ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

20

శుక్రవారం 5 జనవరి 2018

ఉష్ణోగ్రత । గరిష్ఠం 31.6 । కనిష్ఠం 18.0

మున్సిపాల్టీ అవినీతిపై..

ఆంధ్రజ్యోతి పరిశీలన

రచ్చ



మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలో అవినీతి రచ్చ కెక్కింది. దీనిపై విచారణ జరపాలని వాచ్ స్వచ్ఛంద సంస్థతో పాటు, కౌన్సిల్ ప్రతిపక్ష సభ్యులు, అధికార పక్ష చైర్‌పర్సన్ , కౌన్సిలర్లు పోటాపోటీగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులను స్వీకరించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మున్సిపాల్టీలో నిధుల దుర్వినియోగంపై చర్చ మొదలైంది. విజిలెన్స్ విచారణ ఏం తేలుస్తుందోననే ఆసక్తి సర్వత్రా నెలకొన్నది.

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

10,11

- తీగలాగిన వాచ్ స్వచ్ఛంద సంస్థ
- విజిలెన్స్ విచారణతో కదులుతున్న డొంక
- పట్టుకుంటే అవినీతి మరకలే..!
- నిధులు రికవరీ చేయాలనే డిమాండ్
- పవర్ బోర్లు, పంపుసెట్ల ఏర్పాటులో అవినీతి









మేకలు కాస్తున్న ఖాజాను స్కూల్లో చేర్చేందుకు తీసుకెళ్తున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్

మేకలు కాస్తున్న విద్యార్థులను
బడిలో చేర్చిన కలెక్టర్

- తన వాహనంలో ఎక్కించుకొని నేరుగా బడివద్దకు..
- చదువుకోవాలని కౌన్సెలింగ్

9

జిల్లా బాస్‌లు రోడ్డెక్కారు.. కలెక్టర్ రొనాల్డ్ రోస్ దేవరకద్ర పర్యటనకు వెళ్తూ, బడి మానేసి, మేకలను కాస్తున్న ఇద్దరు విద్యార్థులను బడిలో చేర్పించగా.. ఎస్పీ అనురాధ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను స్వయంగా పరిశీలించారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్టేజీ వద్ద మేకలను కాస్తున్న మౌలానా, అతని తమ్ముడు ఖాజాలను చూసిన కలెక్టర్ కారు దిగి, వారితో మాట్లాడాడు. తండ్రి చనిపోయినందునే మేకల వద్దకు వెళ్తున్నామని మౌలానా చెప్పాడు. చదువుకోవాలని ఉన్నదా? అని కలెక్టర్ అడుగగా చదువుకుంటానని చెప్పడంతో తన వాహనంలో ఎక్కించుకుని, దేవరకద్ర ఉర్దూ మీడియం పాఠశాలలో చేర్చాడు. మరోవైపు ఎస్పీ అనురాధ మహబూబ్‌నగర్ బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యకు గల కారణాలను తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.



పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటో డ్రైవర్‌కు ఫైన్ వేయిస్తున్న ఎస్పీ అనురాధ

పోలీస్‌బాస్ ట్రాఫిక్ డ్యూటీ

- రోడ్డుపైకొచ్చి పర్యవేక్షించిన ఎస్పీ

3

మహిళల విద్యపై..
వివక్ష



సభలో ప్రసంగిస్తున్న కోదండరాం

- రాష్ట్రంలో 20 శాతం వ్యత్యాసం ఉంది
- తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

15



మార్కుల పోటీకి ఇక చెక్!

- ఇంటర్‌లో ఈ ఏడాది నుంచే గ్రేడింగ్ విధానం
- ఆ దిశగా ప్రభుత్వం చర్యలు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- వచ్చే నెల 28 నుంచి వార్షిక పరీక్షలు


3

ఆంధ్రజ్యోతి
యూత్ & ఎడ్యుకేషన్
శుక్రవారం 5 జనవరి 2017
2
www.andhrajyothy.com



ఈ-బుక్స్

- నెట్‌లో అందుబాటులో అన్ని రకాల పుస్తకాలు
- ఒక్క క్లిక్‌తో ఉచితంగా అరచేతిలోకి..
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయోగకరం
- సాంకేతిక విప్లవం సాధించిన ఈ బుక్స్



ఇంటర్ నెట్ ప్రపంచాన్ని అరచేతిలోకి తెచ్చింది. అందులో భాగంగానే ఈ-బుక్స్ అందుబాటులోకి వచ్చాయి. ఆయా వెబ్‌సైట్‌లలోని పుస్తకాలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోవచ్చు. దీనినే ఆధునిక పరిభాషలో ఈ-బుక్ రీడింగ్ అంటారు. సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న వాట్సాప్, ట్విట్టర్, ఫేసుబుక్‌లకు తోడు ఈ-బుక్‌ను కూడా యువత ఆస్వాదిస్తోంది. జాతీయ, అంతర్జాతీయ సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో సాధిస్తోంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఎందరికో ఈ ఈ-బుక్ ఉపయోగకరంగా మారింది.

గద్వాల, జనవరి 4 : ఈ-బుక్ అంటే డిజిటల్ ఫారమ్‌లో లభించే ఒక ఎలక్ట్రానిక్ పుస్తకం. ఇంకా చెప్పాలంటే ముద్రించిన పుస్తకానికి నకలు అన్నమాట. ఇందులో చదవడానికి అనువుగా ఉండే పేజీలు, ఫొటోలతో పాటు వాటికి సంబంధించిన అదనపు సమాచారం అన్నీ ఒకే చోట లభిస్తాయి. చాలా సందర్భాల్లో విద్యార్థులు అదనపు సమాచారం కోసం ఇతర పుస్తకాలను వెతకాల్సి వస్తోంది. కానీ ఈ ఈ-బుక్‌లోనే అదనపు సమాచారం కూడా అందుబాటులో ఉంటుంది. ఇది విద్యార్థులకు, యువతకు ఎంతో ఉపయోగపడుతుంది.



వెబ్‌సైట్ లే పుస్తకాల అరలు

గ్రంథాయాల మాదిరిగానే నెట్‌లో పుస్తకాల కూర్పు ఉంటుంది. ఏ పుస్తకం యే వెబ్‌సైట్‌లో అందబాటులో ఉంటోందో ఇట్టే తెలిసిపోతోంది. ఈ-బుక్‌లో మనం చదవడానికి అనువుగా అన్ని భాషల్లో వెబ్ సైట్లు ఉంటాయి. పేజీలు అనువదించడానికి ప్రత్యేక ఏర్పాటు కూడా ఉంటాయి. ఉదాహరణకు ఈ-బుక్ వెబ్ సైట్‌ను తీసుకుంటే ఇందులో 684 కేటగిరీల్లో 10,360 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉచితంగా నెట్‌లో పొందవచ్చు. ఇందులో ప్రాచీన కాలం నాటి గ్రంథాలు మొదలుకుని ఇటీవల కాలంలో ప్రఖ్యాత రచయితలు, శాస్త్రవేత్తల పరిశోధన పత్రాలు, ప్రయోగ ఫలితాలు ఇలా ఎంతో సమాచారం అందుబాటులో ఉంది. ఇందులో ఇటీవల ప్రచురించిన పుస్తకాలు సైతం అందుబాటులో ఉండడం విశేషం. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కోబో.కామ్ లోకి వెళ్తే అన్ని కొత్త పుస్తకాలు దొరుకుతాయి.

పుస్తకాన్ని వినవచ్చు కూడా

ఈ-బుక్‌లో మనం ఎంచుకున్న పుస్తకంలో ప్రతి అక్షరాన్ని ఎంచక్కా వినే ఏర్పాట్లు కూడా ఉంటాయి. దీనికోసం ఎలక్ట్రానిక్ డివైస్‌లో రీడింగ్ టూల్‌లో సెట్టింగ్ చేసుకోవాలి. హెడ్‌ఫోన్‌తో పుస్తకం మొత్తం వినవచ్చు. చాలా మంది యువత పుస్తకాన్ని ఫోన్‌లో వింటూ, నోట్స్ రాసుకుంటున్నారు.

వరల్డ్ నంబర్ వన్ బుక్‌బూన్ డాట్ కామ్

బుక్‌బూన్ డాట్ కామ్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద ఈ-బుక్ పబ్లిషర్. ఇందులో వెయ్యికిపైగా పుస్తకాలు ఉన్నాయి. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ఇందులోంచి కావల్సిన పుస్తకాలను పీడీఎఫ్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



మరికొన్ని ఈ-బుక్ వెబ్‌సైట్స్

- ఓపెన్ ఈ-బుక్స్
- ఈ-బుక్ రీడర్. ఇది గూగుల్‌లో ప్లే స్టోర్‌లోని ఆండ్రాయిడ్ యాప్.
- ఫ్రీ కిడ్స్ బుక్ డాట్ ఓఆర్‌జీ సైట్‌లోకి వెళ్తే చిన్న పిల్లల పుస్తకాలను ఉంటాయి.
- అమెజాన్ క్యాండిల్ ఆన్‌లైన్‌లో ఈ-పుస్తకాలను విక్రయిస్తోంది.

గోల్

'ఆంధ్రజ్యోతి'తో మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థుల అభిప్రాయాలు



ఉచిత విద్యను అందిస్తా

పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనేది నా కోరిక. కామర్స్ లెక్చరర్ అయ్యి, తర్వాత కామర్స్ కళాశాల పెడతా. అందులో పదితోనే విద్యను ఆపేస్తున్న పేద ఆడ పిల్లలకు ఉచిత విద్యను అందిస్తా.

- సి.జయమ్మ, ఎం.కామ్ ప్రథమ సంవత్సరం, ఎంవీఎస్ కళాశాల



ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతా..

మారుతున్న కాలనికి అనుగుణంగా ఉపాధ్యాయ వృత్తి అంటే నాకు ఇష్టం. విద్యార్థులకు బోధిస్తూ, గొప్ప ఉపాధ్యాయుడిగా ఎదగడమే నా లక్ష్యం. తద్వారా నేటి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతా.

- సాయికుమార్, ఎం.కామ్ ప్రథమ సంవత్సరం, ఎంవీఎస్ కళాశాల



ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం

నా తల్లిదండ్రులు నన్ను ఓ ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలని కోరుకుంటారు. అందుకోసం నేను కూడా కష్టపడి చదువుతున్నా. గ్రూప్-2 క్యాడర్‌గా ఉద్యోగిగా ఉండాలనేది నా జీవిత లక్ష్యం. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ, అధ్యాపకుల సలహాలతో లక్ష్యం దిశగా వెళ్తున్నా.

- ధర్మతేజ, బీఏ(హెచ్‌ఈపీ) తృతీయ సంవత్సరం, ఎంవీఎస్ కళాశాల



పారిశ్రామికవేత్తను అవుతా

నేను గొప్ప పారిశ్రామిక వేత్తను కావాలనుకుంటున్నా. పీజీలో కెమిస్ట్రీ చేసి, పరిశ్రమను స్థాపిస్తా. అందులో నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తా. సేవా కార్యక్రమాలను చేపడతా. పర్యావరణాన్ని కాపాడి, ప్రజలు మంచి ఆరోగ్యాన్ని పొందేలా చూస్తా.

- కె.జగపతిబాబు, బీఎస్సీ బీజెడ్సీ, తృతీయ సంవత్సరం, ఎంవీఎస్



- కళ్లద్దాలను ధరించేందుకు యువత ఆసక్తి
- ఎండ నుంచి రక్షణ.. ముఖానికి అందం కోసం
- వివిధ రకాల మోడళ్లు, రంగుల్లో లభ్యం
- రూ.100 నుంచి రూ.వేలల్లో ధరలు



స్మార్ట్ లుక్

వనపర్తి అర్బన్: యువత కళ్లద్దాలపై ఆసక్తి చూపుతున్నారు. వారి అభిరుచి మేరకు మార్కెట్‌లో వివిధ రకాల మోడళ్లు అందబాటులో ఉంటున్నాయి. ఒకప్పుడు తల నొప్పి, సైట్ తదితర సమస్యలు ఉన్నవారే కళ్లద్దాలను పెట్టుకునేవారు. ఇప్పుడు స్టైల్ కోసం, చలువ కోసం, బైక్‌లపై వెళ్తున్నప్పుడు దుమ్ము, ధూళి పడకుండా వాటిని ధరిస్తున్నారు. రూ.100 నుంచి వేల రూపాయల వరకు ధరలు పెట్టి కొంటున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల దాకా కొత్తగా కనిపించేందుకు వీటిని వాడుతున్నారు. వివిధ ఆకారాల్లో, విభిన్న తరహా రంగుల్లో ఉన్న ఫ్రేమ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. చలువ కళ్లద్దాలు, సైట్ కోసం ధరించేవి ఫైబర్‌తో తయారవుతున్నాయి. ఎండ నుంచి రక్షణ కలిగించేందుకు సన్ ప్రొటెక్షన్, అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడేందుకు యూవీ ప్రొటెక్షన్, అద్దాలపై గీతాలు పడకుండా ఫొటో గ్రేలెన్స్ వంటి ఫీచర్లతో కళ్లద్దాలు అందుబాటులో ఉన్నాయి.



వివిధ రకాల కళ్లద్దాలు

అందంతో పాటు కొత్తదనం కోసం

అందం, కొత్తదనం కోసం కళ్లద్దాలను వాడుతున్నా. వీటి వల్ల దుమ్ము, ధూళి నుంచి కూడా కళ్లకు రక్షణ కలుగుతోంది. కళ్లద్దాలు ముఖానికి నప్పితే ధర ఎంత ఉన్నా కొనుగోలు చేయాలనిపిస్తుంది.

- సురేష్, వనపర్తి

పోలీస్‌బాస్ ట్రాఫిక్ డ్యూటీ


షీటీమ్‌ల గురించి కళాశాల అమ్మాయిలతో మాట్లాడుతున్న ఎస్పీ అనురాధ

» స్వయంగా రోడ్డుపైకొచ్చి పర్యవేక్షించిన ఎస్పీ » ఓవర్‌లోడ్ ఆటోను ఆపి జరిమానా విధింపు

» బస్టాండ్ వద్ద పండ్ల వ్యాపారులపై ఆగ్రహం

» రోడ్లపై పార్కింగ్‌కు కారణమయ్యే వ్యాపారులకు నోటీసులివ్వాలని ఆదేశం

మహబూబ్‌నగర్, జనవరి 4: పాలమూరు అంటేనే ట్రాఫిక్ జిగ్‌జాగ్ గుర్తుకొస్తుంది. ఇరుకు రోడ్లు, ఆ రోడ్డును ఆక్రమిస్తూ అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్‌లు, రోడ్డుపై ఇష్టానుసారంగా ఫుట్‌పాతX వ్యాపారాలు కనిపిస్తాయి. వీటన్నింటి కారణంగా పాలమూరు రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలు అసహనానికి గురవుతారు. ఈ క్రమంలో పట్టణ ట్రాఫిక్ సమస్య, అందుకు గల కారణాలను తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ బి.అనురాధనే స్వయంగా రంగంలోకి దిగారు. గురువారం పట్టణంలోని బస్టాండ్, కలెక్టరేట్ వద్ద ట్రాఫిక్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న గార్లపాడ్‌కు చెందిన మొగులయ్య ఆటోను ఆపారు. ముందు డ్రైవర్ పక్కన ఇద్దరిని కూర్చోబెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెXస్‌ను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, రూ.2,500 జరిమానా రాశారు. ఆటో వెనుక కూర్చున్న ఇద్దరు మహిళలను దించి, మరో ఆటో ఎక్కించి, పంపించారు. ఆటోను ట్రాఫిక్ స్టేషX కు తరలించారు. అనంతరం బస్టాండ్ ముందున్న పండ్ల బండ్ల వద్దకు వెళ్లారు. బస్టాండ్ ఇX గేట్ పక్కనే ఉన్న కొబ్బరి బోండాల వ్యాపారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ మీకు ఎవరు పర్మిషX ఇచ్చారు? గేట్ వద్ద బోండాలు పెట్టుకుంటే వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగదా? అని ప్రశ్నించారు. పలు వ్యాపార దుకాణాల ముందు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని, వారందరికీ నోటీసులు జారీ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

● షీటీమ్‌ల పనితీరు గురించి గౌతమి కళాశాల విద్యార్థులు ఎస్పీని కలిసి వివరించారు. ఇంటర్ విద్యార్థి ఉమాదేవితో ఎస్పీ మాట్లాడుతూ షీటీమ్‌ల గురించి తెలుసా అని ప్రశ్నించారు. తెలుసని ఓ విద్యార్థి చెప్పగా మరో విద్యార్థిని తెలియదంటూ చెప్పింది. షీటీమ్‌లు పని చేస్తున్నాయని, మీ కళాశాలల వద్ద మహిళా పోలీసులు మఫ్టీలో ఉండి, ఆకతాయిలను గమనిస్తుంటారని చెప్పారు. కళాశాలల వద్ద ఆకతాయిలు, పోకిరులు వేధిస్తే షీటీమ్‌లకు, డయల్ 100కు ఫోX చేసి సమాచారం అందించాలని చెప్పారు.

» ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం కఠినంగా వ్యవహరిస్తాం

పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని క్రమబద్దీకరణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అనురాధ స్పష్టం చేశారు. పట్టణంలో పార్కింగ్, ఫుట్‌పాతX , రోడ్డుపై చిరు వ్యాపారుల ఆక్రమణలను పరిశీలించడం జరిగిందన్నారు. ఆటోలు ఓవర్‌లోడ్ ప్రయాణం చేస్తున్నాయని, డ్రైవర్ పక్కన ప్యాసెంజర్లను కూర్చోబెట్టుకుంటున్నారని చెప్పారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రోడ్డు పక్కన బండ్లను పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రాఫిక్‌పై డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. డ్రంకెX డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్‌లు వాహనాలు నడపడం, ఓవర్‌లోడ్‌లతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని చెప్పారు. ఇది నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. సిగ్నల్స్ పాడయ్యాయని, వాటిని కూడా వెంటనే మరమ్మతు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ భాస్కర్, ట్రాఫిక్ సీఐ అమరేందర్‌రెడ్డి, ఎస్సై రాంబాబు, పీఆర్‌ఓ రంగినేని మన్మోహX పాల్గొన్నారు.


కొబ్బరిబోండాల వ్యాపారితో మాట్లాడుతున్న ఎస్పీ

పిల్లలను నిరుత్సాహానికి గురిచేయవద్దు

» విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పించాలి

» ప్రశ్నించే తత్వం పెంపొందించాలి: డీఈఓ సోమిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ సోమిరెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 4: ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు కొత్త విషయాలను తెలియజెప్పాలని, విద్యార్థులకు మేదస్సు పెంపొందించే అంశాలను నేర్పించాలని డీఈఓ సోమిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఎడ్ కళాశాల మీటింగ్‌హాల్‌లో భౌతిక, సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులకు సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలు తెలియని విషయాలు అడిగితే వారిని నిరుత్సాహానికి గురిచేయవద్దని, వారికి ఆ విషయాలను తెలియజెప్పాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా బోదించాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా బోధించాలని చెప్పాం. వెళ్ళాం. అన్నట్లుగా ఉండకూడదన్నారు. పిల్లలను ఉత్సాహపరిచేవిధంగా బోధన చేయడం వల్ల వారికి చెప్పిన విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. బోధన చేసే సమయంలో పాఠ్యప్రణాళిక ఆధారంగా బోదన చేయాలని సూచించారు. కొందరు ఉపాధ్యాయులు తమకు ఏమీ పట్టనట్లు బోధించాం కదా... టెస్టు బుక్స్.... గైడ్‌లలో ఉన్న విషయాలను చదువుకోండని చెబుతున్నారని విద్యార్థులే స్వయంగా చెబుతున్నారని, ఇక ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు రాంసుబ్బయ్య, మాట్లాడుతూ ఎX సీఈఆర్‌టీ సూచనల మేరకు ఈ సైంటిఫిక్ గ్లోబ్‌ను రూపొందించడం జరిగిందన్న ప్రముఖ శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంజుక్త పనిచేసే వివరాలను వెల్లడించారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారి హేమ చంద్రుడు, సైXస్ అధికారి శరతX కృష్ణ పాల్గొన్నారు.

మార్కుల పోటీకి ఇక చెక్!

» ఇంటర్‌లో ఈ ఏడాది నుంచే గ్రేడింగ్ విధానం

» హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

» 28 నుంచి వార్షిక పరీక్షలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 4: ఉన్నత విద్యకు తొలిమెట్టు వంటి ఇంటర్‌కు సంబంధించిన కోర్సులలో మార్కులే లక్ష్యంగా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారు. అయితే ఈ ఏడాది ఇంటర్‌లో మార్కులకు బందులు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ యంత్రాంగం చర్యలు చేపట్టింది. గత నెలలో జరిగిన ఇంటర్ బోర్డు అధికారుల సమావేశంలో ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఈ విధానం అమలుపై అధ్యయనం చేసి, ఈ ఏడాది నుంచి అమలు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రకటనలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

» మార్కుల పోటీకి చెక్ పెట్టేందుకే

ఇంటర్ చదువు గత కొన్నేళ్లుగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల ఆధీనంలో నడుస్తుందని చెప్పొచ్చు. పది పూర్తయ్యిందంటే తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో చేర్చేందుకు ముందుకు వస్తారు. ఇదే అదునుగా కళాశాల యాజమానులు మార్కులు, ర్యాంకుల పేరిట విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు దండుకోవడమే కాక విద్యార్థులకు నరకం చూపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల ప్రభావం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై పడుతుంది. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారు. కనీసం విద్యార్థులను సెలవుల్లో కూడా ఇంటికి పంపించడం లేదంటే ఎంత ఒత్తిడికి గురి, చేసి పుస్తకాల పురుగుల్లా తయారు చేస్తున్నారో ఇట్టే అర్థం అవుతుంది. విద్యార్థులకు రెగ్యులర్ తరగతులతో పాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, రాత్రి పూట స్టడి అవర్స్, రోజు వారి టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి ఒత్తిళ్లు తట్టుకోలేక ఇటీవల కాలంలో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల ప్రక్షాళనపై దృష్టి సారించింది. అందులో భాగంగా ఈ ఏడాది నుంచి మార్కులకు బదులు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల నుంచే గ్రేడింగ్ విధానం అమలు చేసేలా చర్యలు చేపట్టనుంది. ఈ విషయంపై ఇటీవలె మంత్రి కడియం శ్రీహరి కూడా సంబంధిత శాఖ అధికారులతో సమీక్షి నిర్వహించారు.

» ఫిబ్రవరి 28 నుంచి వార్షిక పరీక్షలు

ఇంటర్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 19 వరకు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. పరీక్షలకు జిల్లాలో 36 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

» 27న ఎథిక్స్ పరీక్ష

మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 27న ఎథిక్స్ అయిడ్ హూమX వ్యాల్యూస్, 29న ఎన్విరాX మెంట్ ఎడ్యుకేషX పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను విద్యార్థులు తప్పనిసరిగా రాయాలని బోర్డు అధికారులు ఆదేశించారు. ఇందులో ఫెయిల్ అయితే ఇంటర్ ఫెయిల్ అయినట్లే.

» జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 27,063 మంది

ఇంటర్ పరీక్షల కోసం 39 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. పరీక్ష ఫీజు గడువు ఇప్పటికే ముగిసింది. అపరాధ రుసుముతో మాత్రమే ఫీజు చెల్లించుకునే అవకాశం ఉంది. మొదటి సంవత్సరానికి 14,351 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి 12,712 మంది విద్యార్థులు ఇప్పటికే ఫీజు చెల్లించారు. ఈ ఏడాది నుంచి గ్రేడింగ్ విధానం అమలుకు సంబంధించి ఉత్తర్వులు రాలేదు. మంత్రి దృష్టి సాధించినట్లు సమాచారం. గ్రేడింగ్ విధానంతో విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది.

- శంకర్‌నాయక్, డీఐఈఓ

సంక్షిప్తం

కాంట్రాక్టు విద్యుతX కార్మికులకు

వేతనాలివ్వండి సార్..


ఎస్‌ఈని కలిసి వస్తున్న విద్యుతX కార్మికులు

పాలమూరు, జనవరి 4: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 33/11కేవీ జిల్లా పరిషతX , మక్తల్ సబ్ డివిజX లోని మంతX గోడ్, కోస్గి సెక్షX లోని మీర్జాపూర్ సబ్ స్టేషX లో షిఫ్ట్ ఆపరేటర్స్‌కు ఆగస్టు- 2017 నుంచి వేతనాలు నేటికి ఇవ్వలేదని విద్యుతX కాంట్రాక్టు కార్మికులు గురువారం జిల్లా ఎస్‌ఈ కె.రాముడును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా విద్యుతX కాంట్రాక్టు వర్కర్స్ యూనియX (జడ్‌వీసీడబ్ల్యుయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.వెంకటేష్, అంబదాసులు మాట్లాడారు. నెలలతరబడి వేతనాలు రాకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ సబ్‌స్టేషX లోని కొత్తూరు సబ్‌స్టేషX లోని వర్కర్స్‌ని ఆర్టిజXస్‌గా గుర్తించి, నియామక పత్రాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్‌ల దోపిడి స్వభావంతో ఈపీఎఫ్ కట్‌కాలేదనే కారణంతో ఆర్టిజX గా గుర్తించలేదన్నారు. నారాయణపేట డివిజX లోని లింగంపల్లి, తంగిడి, అప్పంపల్లి, మోమినాపూర్, క్యాతX పల్లి, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ డివిజX లోని మనికొండ చార్జిచేసినారు. కొన్ని సబ్‌స్టేషX లో ఉద్యోగ విరమణ పొందినవారిని నియమించారు. వారికి వర్క్‌చేయడానికి శక్తి సరిపోక ఇతరులతో చేయిస్తున్నారు. ఈ విధానం సరైందికాదన్నారు. విరమణ చేసిన వారిని తొలగించి. కొత్తవారిని తీసుకోవాలన్నారు. ఎస్‌ఈని కలిసిన వారిలో కె.క్రిష్ణ, జి.బాలరాజు, ఖాసీం, తాయప్ప, శివలింగప్ప, కె.శ్రీనివాసులు, జైపాల్, కేశవులు, సిరాజ్‌అలీ, లక్ష్మీకాంతX , శ్రీధర్, సురేష్‌లు ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

రాజేంద్రనగర్, జనవరి 4 : నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ రాంచందర్ నాయక్‌ను గురువారం కాంగ్రెస్ కౌన్సిలర్లు కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పాలమూరు పురపాలిక అభివృద్ధికోసం పూర్తి సహ కారం అందిస్తామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధే తమ లక్ష్యంగా పారదర్శకమైన పాలన అందించేవారెవరైనా పూర్తి మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కట్టారవి కిషX రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.


కమిషనర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

జడ్చర్ల

భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

మిడ్జిల్, జనవరి4: మండలంలోని వెలుగొమ్ముల లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్వామివారి చక్రతీర్థస్నానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వివిధ గ్రామాలనుంచి వచ్చిన భక్తులు స్వామివల్లకి ముందు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌గౌడ్, సర్పంచ్ రేఖాబాయి విజయాజీ, కమిటీసభ్యులు చెన్నయ్య, వెంకటయ్యగౌడ్, బాల్‌రెడ్డి, లక్ష్మమ్మ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, సాయిలు, లక్ష్మారెడ్డి, భక్తులు వడ్ల శేఖర్, జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, దత్తాత్రేయులు, మాసయ్యగౌడ్, యాదిరెడ్డి, పరమేశ్వర్‌గౌడ్, శ్రీకర్‌రెడ్డి, సాయి తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

కొనసాగుతున్న ధర్నా

నవాబ్‌పేట, జనవరి4: మండల పరిధిలోని మరికల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామస్థులు వైస్ ఎంపీపీ పాండురంగయ్య ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

'మల్లికార్జున నాటకాన్ని విజయవంతం చేయండి'

మిడ్జిల్, జనవరి4, మండల కేంద్రంలోని నేటి నుంచి 7వతేదీ వరకు నిర్వహించనున్న మల్లికార్జునస్వామి పౌరాణిక నాటకాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాటక ప్రదర్శన నిర్వహకులు భీర్ల చిన్న నాగయ్య, బాల మల్లయ్య, శ్రీశైలం, జంగయ్య, రాములు, పర్వతాలు, మురళిగౌడ్‌లు గురువారం తెలిపారు.

టీఆర్ఎస్‌లో చేరిక

రాజాపూర్, జనవరి 4: మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ సోమ్లాతండా, ఖానాపూర్‌కు చెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 20 మంది నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో గురువారం వారికి పార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఎస్పీ నాయకుడి మృతి

జడ్చర్ల అర్బన్/మిడ్జిల్, జనవరి 4: బీఎస్పీ జడ్చర్ల నియోజక వర్గ ఇన్ చార్జి కంచనల్లి చంద్రశేఖర్ (33) అనారోగ్యంతో హైదారాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మిడ్జిల్ మండలం కంచనపల్లికి చెందిన చంద్రశేఖర్ మృతికి పలు పార్టీల సంఘాల నేతలు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు బహుజనముక్తి పార్టీ నాయకుడు శేఖర్ రూ.5వేలు అందించారు. సుధాకర్, డి.కృష్ణయ్య, కృష్ణయాదవ్, హస్సేన్, బాలరాజు, ప్రకాష్, యాదయ్య, శ్రీను, ఎంపీటీసీ బాలవర్ధన్ గౌడ్, ఫకీర్ జాంగీర్‌పాష, హ్యూమాయున్, సురేందర్, రవికిశోర్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక లేదు

జడ్చర్లఅర్బన్, జనవరి4: దళితులు చనిపోతే ఖననం చేయడానికి ఆరడుగుల జాగ సైతం లేదని, దళితుల శ్మశాన వాటికల కోసం స్థలాలను కేటాయించాలని టీ మాస్ ఫోరం జడ్చర్ల మండల చైర్మన్ ఎం.బి.బాలక్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీ మాస్ ఇంటింటి పోరుబాటలో గురువారం మండలపరిధిలోని ఆలూర్, బూర్గుపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జగన్, కృష్ణ యాదవ్, శంకర్, పరుశురాం, లక్ష్మీదేవి, బాల్‌చెన్నయ్య, పోలె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బడుల బలోపేతానికి కృషి

జడ్చర్ల అర్బన్, జనవరి 4: ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేద్దామని ఎంఈవో మంజులదేవి పిలుపునిచ్చారు. పట్టణంలోని సెంట్‌పౌల్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ జగదీశ్వర్ రెడ్డితో పాటు సీఆర్‌పీలు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య మాదిగ



జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

జడ్చర్లఅర్బన్, జనవరి 4: శాంతియుతంగా మౌనదీక్షకు అనుమతి కోరిన మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయటం తగదని, బేషరతుగా విడుదల చేయాలని ఎంమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వినోద్ మాదిగ ఆధ్వర్యంలో జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. దగ్గుల బాలరాజు మాదిగ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం కేసీఆర్ చేసే తప్పు కానప్పుడు స్వంత వర్గ ప్రయోజనాల కోసం మందకృష్ణ మాదిగ ఉద్యమం చేయటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలి, పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టించాలని సీఎం కేసీఆర్‌ను డిమాండ్‌ను చేశారు. 5వ తేదీ వరకు తామిచ్చిన గడు వును విస్మరిస్తే బీజేపీ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందారం వెంకటయ్య, బీంరాజ్, విష్ణువ ర్ధన్, శ్రీకాంత్, శ్రీశైలం, రవి, చెన్నకేశవులు, యాదయ్య, నందారం యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.

శాంతియుతంగా దీక్షచేసే అరెస్ట్‌చేస్తారా?

మిడ్జిల్, జనవరి4, వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఎమ్మార్పీఎస్ తాలుకా నాయకుడు భీంరాజు మాదిగ తెలిపారు. శాంతియుతమార్గంలో అమరణ నిరాహారదీక్షచేపట్టిన మందకృష్ణమాదిగను అక్రమంగా అరెస్ట్‌చేయడం పిరికిపంద చర్యగా తాము భావిస్తున్నమని భీంరాజ్‌మాదిగ తెలిపారు. మందకృష్ణమాదిగ అరెస్ట్‌కు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీంరాజ్‌మాదిగ మా ట్లాడారు. ఈ నెల 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలోని బీజేపీ కార్యలయాలను ముట్టడించాలని పిలుపునిచ్చారు. వినతిపత్రాన్ని తహసీల్దార్ పాండునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, రాజేష్, దాసు, ప్రశాంత్, రాజు, ప్రభాకర్, అశీర్వాదం, వెంకటయ్య, చెన్నయ్య తదితరులున్నారు.

జడ్చర్ల

వెంకటరమణ :	హలో
దేవి :	ఒక్క క్షణం
రామవేంద్ర :	2 కంట్రీస్
శ్రీనివాస :	ఎంసీఏ

తెలంగాణను అభివృద్ధి పరుస్తాం

మిడ్జిల్, జనవరి4: తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివద్ధి పరిచేందుకు సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులూ కృషి చేస్తున్నారని బంగారు తెలంగాణకు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్ పేర్కొన్నా రు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు శ్యామల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

నిధులు కేంద్రానివి.. డబ్బా టీఆర్ఎస్‌ది

బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ చైర్మన్ పాలాది రామోహన్



మాట్లాడుతున్న పాలాది రామోహన్

జడ్చర్ల అర్బన్, జనవరి 4: కేంద్రం విడుదల చేసిన నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నట్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటుందని బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ చైర్మన్ పాలాది రామోహన్ విమర్శించారు. జడ్చర్లలోని బీజేపీ కార్యాలయ ఆవరణలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లలో తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు. ఖర్చు చేస్తున్న నిధులన్నీ కేంద్రప్రభుత్వం విడుదల చేసిన 13, 14వ ఆర్థిక సంఘం నిధులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామల నాగరాజు, మధు, రమేష్‌జీ, బాబు, శ్రీను, వెంకట్, నాగరాజు, నర్సింహ, ఆంజనేయులు, శంకర్ నాయక్, చందు, నరేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

మిడ్జిల్, జనవరి4, గ్రామీణా ప్రాంతాలలోని రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యాధికారి దనుంజయ వైద్యసిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి దనుంజయ, కాయకల్ప ప్రోగ్రాం ఇన్ చార్జి లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసవాలు, గర్భిణుల వైద్యపరీక్షలు, రోజువారిగా వచ్చే రోగులు, చికిత్సల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, సిబ్బంది దేవయ్య, ప్రతిభలతో పాటు తదితరులున్నారు.

జడ్చర్లలో పత్తికి రీ టెండర్

జడ్చర్ల, జనవరి 4: బాదేపల్లి పత్తి మార్కెట్‌లో రైతులు తీసుకువచ్చిన పత్తికి కొనుగోలు దారులు గురువారం రీటెండర్ వేశారు. తక్కువ ధరలు వచ్చిన పత్తికి రీటెండర్లు వేయిస్తామని, అధికధరలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మార్కెట్ డైరెక్టర్ గోవర్దన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, తాజాగా రీటెండర్ వేయించారు. క్వింటాలుకు సుమారు రూ.150 పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలంటూ జనార్దన్‌రెడ్డి, రేణుక, అశోక్‌యాదవ్, రాజు, నరసింహ యాదవ్, సర్వరాజ్‌లు కోరారు.

షిరిడీ సాయికి పూజలు

జడ్చర్ల, జనవరి 4: బాదేపల్లి నగరపంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీలో సకలదేవతల దేవాలయంలో గురువారం షిరిడీ సాయికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త పాలాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రాత కాలపూజలు, భజనలు, పల్లకీసేవ కార్యక్రమాలను నిర్వహించారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నవాబ్‌పేట, జనవరి 4: ఈ నెల 7 నుంచి 10 వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగే డార్జిబాల్ జాతీయస్థాయి పోటీలకు మండలంలోని లింగంపల్లి జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి పవన్ కళ్యాణ్ ఎంపికైనట్లు పీఈటీ జగదీశ్వర్, లక్ష్మీ గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఎంపీపీ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి అభినందించారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

నవాబ్‌పేట, జనవరి 4: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రతిభ, చైల్డ్ స్పెషలిస్టు మనోహర్‌రెడ్డి, డీవైఎస్ఓ సత్యవాణి మాటాడుతూ విద్యార్థినులకు ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత శుభ్రతే తీసుకోవల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో కోచ్ సునిల్‌కుమార్, రాధిక పాల్గొన్నారు.

ఆరెకటిక గ్రామ సంఘం అధ్యక్షుడిగా రాంచందర్‌జీ

రాజాపూర్,జనవరి 4: మండల పరిధిలోని కుచ్చర్‌కల్ గ్రామంలో గురువారం ఆరెకటిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆరెకటిక మండల అధ్యక్షుడు కిషన్ జీ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా రాంచందర్‌జీ, గౌరవ అధ్యక్షుడుగా కృష్ణాజీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా వి క్రమ్, మల్లేష్, నాగేష్, తదితరులు ఎన్నికయ్యారు.

'తెలంగాణను అభివృద్ధి పరుస్తాం'

మిడ్జిల్, జనవరి4: తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులూ కృషి చేస్తున్నా రని బంగారు తెలంగాణకు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు శ్యామల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతిబాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు లంబాడీల సదస్సు

జడ్చర్ల అర్బన్, జనవరి 4: పట్టణంలోని భవాని ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10నుంచి 2 గంటల వరకు జిల్లాస్థాయి లంబాడీల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమేష్‌నాయక్, శ్రీను నాయక్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌హెచ్ పీఎస్, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అతిథులుగా దాస్‌రాం నాయక్, ఇందల్ రాథోడ్ హాజరవుతారని తెలిపారు.

నారాయణపేట

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

నారాయణపేట రూరల్, జనవరి4: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్, సీఐ రామకృ ష్ణ, మున్సిపల్ కమిషనర్ సురేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు హరినారాయణ బట్ట డ్, డాక్టర్ కృష్ణారెడ్డి, సరాఫ్ నాగరాజ్, డాక్టర్ మంగిలిగి పాల్గొన్నారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు, డీఎస్పీ

సంక్షిప్త వార్తలు

శబరి యాత్రకు అయ్యప్పస్వాములు



తరలివెళ్తున్న స్వాములు

నారాయణపేట రూరల్, జనవరి4: స్థానికంగా అయ్యప్పస్వామి దేవాలయం నుంచి గురువారం నలుగురు అయ్యప్ప స్వాములు శబరియాత్రకు తరలి వెళ్ళారు. 41రోజులు దీక్షలు చేపట్టిన స్వాములు గురుస్వామి జాజాపూర్ సిద్రామప్ప, ప్రభాకర్‌వర్దన్, ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడులు కట్టి సాగనంపారు. తరలివెళ్ళిన వారిలో మోహన్, శేఖర్, రాములు తదితరులు ఉన్నారు.

దామరగిద్ద నుంచి..

దామరగిద్ద: 41 రోజుల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు గురువారం దామరగిద్ద మండలం నుంచి గురుస్వాములు శబరిమలైకు తరలివెళ్లారు. సంక్రాంతి పండు గ రోజు జ్యోతి దర్శనం అనంతరం గ్రామానికి తిరిగి వస్తామని స్వాములు తెలిపారు. శబరి మలైకి వెళ్లిన వారిలో రవీందర్‌నాథ్, అశోక్, శ్రీనివాస్, శంబు లింగం స్వాములు ఉన్నారు.

వేతనాలివ్వాలని నిరసన

కార్యాలయాన్ని మూసి మున్సిపల్ కార్మికుల ఆందోళన

నారాయణపేట, జనవరి 4: నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించక కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తగదని మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల అసోసియేషన్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని మూసి మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల విషయంలో చైర్‌పర్సన్, కమిషనర్‌లను సంప్రదించినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్షం చేస్తున్నారన్నారు. గుత్తేదారు పనులను ఆగమేఘాల మీద అధికారులు చేసి పెడుతున్నారన్నారు. వేతనాలను వెంటనే చెల్లించాలని, పనిముట్లు, దుస్తులు అందించాలని, కార్మికుల పీఎఫ్ క్లియరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అందించడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల ఆకస్మికంగా చనిపోయిన కార్మికులకు లబ్ధి చేకూరడం లేదన్నారు. కమిషనర్ సురేష్ ఫోన్లో కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి త్వరలోనే వేతనాలు అందిస్తామని హామీనివ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రవి, సాయిలు, హన్మంతు, రమేష్, నర్సింగ్ పాల్గొన్నారు.



మోకాళ్ళతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తాగునీటి తంటాలు

- ముంచుకొస్తున్న వేసవిలో పొంచి ఉన్న తాగునీటి ముప్పు
- నేటి నుంచి కొత్త కుళాయి కనెక్షన్‌లకు చెక్
- అరకొరగా అందుతున్న సత్యసాయి కృష్ణ తాగునీరు

నారాయణపేట, జనవరి4: నారాయణపేట మున్సిపాలిటీలతో తాగునీటి ఎద్దడి ఆరంభమైంది. బిందెడు నీటి కోసం మహిళలు వేటాడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోజులకోమారు మున్సిపల్ పాలక అధికార యంత్రాంగం నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటుంటే ఇకపై ఆరురోజులకోమారు నీటి సరఫరా చేయనున్నారు. ఇందుకు ప్రధాన కారణం ముంచుకొస్తున్న వేసవిలో తాగునీటి ముప్పు దృష్ట్యా ప్రస్తుతం బోర్లలో నీటి మట్టం తగ్గుతూ వస్తుంది. సత్యసాయి కృష్ణ తాగుజలాలు కూడా ఆరేడు గంటల బదులు మూడు నాలుగు గంటలు కూడా అందడం లేదు. గురువారం సత్యసాయి కృష్ణ తాగుజలాలు పేటకు రాలేదు. శుక్రవారం నుంచి వేసవిలో నీటి ఎద్దడి దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా కొత్త కుళాయి కనెక్షన్లను నిలిపి వేసేలా మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పేట పట్టణ జనాభా 50వేలు ఉండగా ఐదు ఎంఎల్‌డి తాగునీరు అవసరముండగా ఒక ఎంఎల్‌డి నీరు మాత్రమే అందుతోంది. నాలు గు ఎంఎల్‌డి నీటి కొరత పట్టణ వాసులకు శాపంగా మారుతోంది. 86 పవర్‌బోర్లలో 26బోర్లు వట్టిపోగా 60బోర్లలో నీరు కూడా సంవృద్ధిగా రావడం లేదు. బోర్ల నుంచి 0.50ఎంఎల్‌డి నీరు సత్యసాయి కృష్ణ తాగుజలాలు 0.50ఎంఎల్‌డి నీరందుతోంది. రోజురోజుకునీటి ఎద్దడి తీవ్రరూపం దాలుస్తుంది. 49హ్యాండ్ బోర్లు ఉన్నా ఐదారు హ్యాండ్‌బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతావి వట్టిపోయాయి. 4050 కుళాయిలు పట్టణంలో ఉన్నాయి. మిషన్ భగీరథ రూ.18కోట్లతో ప నులు ప్రస్తుతం నడుస్తుండడంతో ఈపథకంపైనే నీటి సరఫరా ఆధార పడడంతో పట్టణ వాసుల దృష్టి కేంద్రీకృతమైంది. వేసవి నాటికి ఈపనులు పూర్తయి తాగునీరందితే తప్ప నీటి కష్టాల నుంచి గట్టెక్కే అవకాశం లేకపోలేదు.



ఎద్దుల బండ్లపై నీటిని తీసుకెళ్తున్న రైతులు



సైకిల్‌పై నీటిని తీసుకెళ్తున్న వృద్ధుడు

పొదుపుగా వాడుకోవాలి

నీటి ఎద్దడి దృష్ట్యా ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలి. ప్రత్యామ్నాయంగా నీటి ఎద్దడిని అధిగమించేందుకు భవిష్యత్ కార్యాచరణ కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కమిషనర్ సురేష్‌తో సమావేశమై చర్చిస్తాం. కొత్త కుళాయి కనెక్షన్లను ఇవ్వకూడదని నిర్ణయించడం జరిగింది. ఆరు రోజులకోమారు నీటి సరఫరా చేస్తాం. సత్యసాయి కృష్ణ తాగుజలాలు కూడా సక్రమంగా అందడం లేదు. బోర్లలో నీరు రోజురోజుకు ఇంకిపోతుంది.



మహేష్, మున్సిపల్ ఏఈ, పేట

చిరస్థాయిగా చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా గుర్తింపు: ఎమ్మెల్యే

నారాయణపేట, జనవరి 4: రూ.50కోట్ల ఎస్‌ఎల్‌డీసీ ప్రాపర్టీని ప్రభుత్వానికి అందజేయ డంలో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, కళా శాల యాజమాన్యం కృషి మరువలేమని కళాశాలను స్థాపించిన నర్సిరెడ్డి పేరు చిరస్థాయిగా చిట్టెం నర్సిరెడ్డి మెమోరీయల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా గుర్తింపు పొందిందని ఎమ్మెల్యే ఎస్‌ఆర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో జరిగిన సభలో ప్రభుత్వ పరం చేస్తూ జారీచేసిన జీఓ.1 కాపీని కళాశాల కరస్పాండెంట్ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమో హన్ రెడ్డికి ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభ నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కళాశాల ప్రభుత్వ పరం చేసేందుకు ఇచ్చిన మాట ప్రకారం పలుమార్లు సీఎం తో పాటు ఉన్నతాధికారులు, మంత్రులతో కలవడం జరిగిందన్నారు. సవాల్‌గా తీసుకొని ఎ లాగైనా సరే సంక్రాంతిలోపే జీఓ తీసుకు రావాలని సంకల్పించి హైదరాబాద్‌లో రోజంతా తిష్ట వేసి రాత్రి 11.04 గంటలకు జీఓ.1ని అందు కోవ డం జరిగిందన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య వెసులు బాటు కల్గుతుందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎల్‌డీసీ ఆర్ట్స్ విభాగం ఏయిడెడ్ పరం చే సేందుకు జీఓ 3ని దివంగత ఎమ్మెల్యే ఎల్లారెడ్డి తీసుకువచ్చారని తమ హయాంలో వైఎస్‌ను కలవడం, రోశయ్య హయాంలో జీఓ 2ను తీసు కు వచ్చామని తాజాగా జీఓ.1ను ఎమ్మెల్యే ఎస్ ఆర్‌రెడ్డి తీసుకు వచ్చేందుకు ఎంతో శ్రమించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాసేవే ప్రాంత అభివృద్ధికి ముందుకు సాగుతామన్నారు. తన తండ్రి నర్సిరెడ్డి తమతో మాట్లాడి ఎస్ ఆర్‌రెడ్డి కళాశాలలు స్థాపించి ఉన్నతస్థాయికి ఎదిగిన ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని తమతో చెప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కళాశాల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ఘన్ శ్యాం ధరక్, ప్రిన్సిపాల్ సత్యభాస్కర్ రెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ మారుతీలను కళాశాల సిబ్బంది శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు హరినారాయణ భట్టడ్, నర్సింహాగౌడ్, సరాఫ్ నాగరాజ్, శ్రీపాద్, విజయ్ సాగర్, గందె చంద్రకాంత్ , విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



కరస్పాండెంట్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డికి జీఓను అందిస్తున్న ఎమ్మెల్యే

కాల్వలు ఇలా.. నీరు పారేదెలా...

మరికల్, జనవరి 4: కొయిల్‌సాగర్ ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీళ్లున్నా, కాల్వలు మరమ్మతులు చేయకపోవడంతో కాల్వల్లో యున్న కంపచెట్లు అలాగే ఉండడంతో వ్యవసాయ పొల్లాలకు సాగునీరు పారేదేలా అన్ని రైతులకు కన్నీళ్లు తప్పడం లేదు. 12వేల ఎకరాలు పాత అయకట్టు కింద ఉంది. ప్రధాన కాల్వలకింద 60కిపైగా డిస్ట్రిబ్యూటర్లు ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మించిన నాటినుంచి కాల్వలు మరమ్మతులకు నోచుకోలేదు. కుడి కాల్వ లైనింగ్‌దెబ్బ తిన్నడం, గండ్లు పడ్డాయి కాల్వల్లో ముళ్లచెట్లు పెరిగాయి. నీళ్ల వదిలిన ప్రతిసారి మధ్యలోనే సగానికి పైగా నీరంతా వృధా అవుతోంది. చివరి అయకట్టు రైతులకు అందని పరిస్థితి ఏర్పడిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని తీలేరు సమీపంలో డీ16 కాల్వను 2కిలోమీటర్లు 54మీటర్ల పొడవున కాల్వ మరమ్మతులు చేపట్టింది. కాల్వ కింద తీలేరు, మరికల్ గ్రామాలకు వెళ్లే కాల్వల్లో కంపచెట్లు పెరగడంతో నీరు అందక యాసంగి పంట వేయలేక పోతున్నామని ఆయా గ్రామాల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.



తీలేరు నుంచి పెద్దచింతకుంట కాల్వ

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	10	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	40
పాలకూర	40	బీర్నీస్	40
క్యాబేజీ	40	క్యారెట్	40
వంకాయ	30	చౌళకాయ	60

పేట కౌన్సిలర్ల ఫోన్ నెంబర్లు

వార్డు	పేరు	ఫోన్ నెంబర్
3	జి.అనసూయ (చైర్ పర్సన్)	9704112692
12	నందునామాజీ (వైస్ చైర్మన్)	9347310898
1	శివరాజ్	9618875484
2	కె.నారాయణమ్మ	9441076341
4	జె.విజయలక్ష్మి	9397848525
5	తరుణ్‌బేగం	9032100428
6	వినోద్‌కుమార్	9491491941
7	లక్ష్మి	7386900161
8	మారుతి	8019893588
9	రాఘవేంద్రగౌడ్	9440981700
10	భారతమ్మ	8886561024
11	గౌతమి	9633443305
13	సుజాత	9440932939
14	జ్యోతి	9440994164
15	కమల	9440662119
16	అమీరుద్దిన్	9440890416
17	నర్సమ్మ	9985646726
18	తఖీచాంద్	9985788786
19	అక్క మహాదేవి	9441016257
20	కొణంగేరి జ్యోతి	9985764814
21	మహ్మద్ తఖీ	9642253107
22	రామలక్ష్మమ్మ	9440291007
23	రమేష్‌కుమార్	9849587874

మహబూబ్‌నగర్ సిటీ



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) రూపొందించిన డైరీని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించగా, ఆయనకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	2 కంట్రీస్
వెంకటాద్రి	హలో
వెంకటేశ్వర గోల్డ్	ఒక్క క్షణం
శ్రీనివాస	అదిరింది
మహేశ్వరి	సాగర కన్యలు
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై



టమాట	10	క్యాప్సికమ్	50
వంకాయ	20	దొండకాయ	34
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బీర్నీస్	50
బెండ	40	బీట్‌రూట్	40
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	16
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	50	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్ టౌన్ సీఐ	9440795706
టూటౌన్ సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్ టౌన్ ఎస్సై	9440795704
టూటౌన్ ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

అసౌకర్యాలకు నెలవు

- **పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువు**
- **పలు చోట్ల ప్రైవేటు భవనాల్లో నిర్వహణ**

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : చిన్న పిల్లలకు పోషక ఆహారం అందించడంతో పాటు విద్యా బుద్ధులు నేర్పేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు కొన్ని ప్రాంతాలలో భవనాలు ఉన్నా చాలా చోట్ల ప్రైవేటు భవనాల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లాలో దాదాపు 1,800 పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, ఇందులో దాదాపు 500లకు పైగా ప్రైవేటు భవనాల్లోని ఇరుకుగా ఉన్న గదుల్లో కొనసాగుతున్నాయి. గత సంవత్సరం విద్యార్థులు తక్కువగా ఉన్న అంగన్‌వాడీలను సమీపంలో గల ప్రాథమిక పాఠశాలలోని ఓ గదిలో కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. అక్కడ కూడా విద్యార్థులకు సరైన వసతులు లేవు. మహబూబ్‌నగర్ రూరల్, అర్బన్ లో ఉన్న కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్, పాలు, ఆహార పదార్థాలు సరఫరాలోనూ కొంత నిర్లక్ష్యం ఉందని తెలుస్తోంది. అంగన్‌వాడీలకు అందించాల్సిన గుడ్లు కూడా చిన్నవిగా ఉండడం, చెడిపోయినవి సరఫరా అవుతున్నట్లు సమాచారం. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు కొన్ని ప్రాంతాల్లో కిరాయిలు కూడా మంజూరు కాలేదని తెలుస్తోంది. ప్రైవేటు అంగన్‌వాడీ సెంటర్ల కిరాయి డబ్బులు ఇవ్వాలని, అలాగే గ్యాస్ కొనుగోలుకు చేసిన ఖర్చులు ఇవ్వాలని జడ్చర్లలో మూడు నెలల క్రితం నిరసన కూడా చేపట్టిన విషయం విధితమే. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలంటే సరుకులు అన్ని సకాలంలో రావడంతో పాటు అన్ని వసతులు కల్పించాలని, ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెరగాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సరుకులు సకాలంలో అందిస్తాం..

● పీడీ శంకరాచారి

అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహార పదార్థాలు సకాలంలో అందించేటట్లు చూస్తాం. జీఎస్‌టీ వల్ల కాంట్రాక్టర్లు గిట్టుబాటు కావడం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయం డైరెక్టర్ దృష్టికి గతంలోనే తీసుకెళ్లాం. పాలు కూడా సరఫరా అయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నాం. అలాగే ప్రైవేటు భవనాలలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు కిరాయిలు బకాయి ఏం లేవు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగు పర్చడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం.



ఇరుకుగా ఉన్న ఎర్రసత్యం కాలనీలోని గణేషగడ్డ తండా అంగన్‌వాడీ కేంద్రం

'అందరివాడు షిరిడీసాయి'



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భక్తులు

పాలమూరు, జనవరి 4 : షిరిడీ సాయిబాబా అందరివాడని, ఆపదలో ఉన్న వారిని బాబా తప్పక ఆదుకుంటాడని పట్టణ సమాపంలోని ధర్మాపూర్ ఆలయ ధర్మకర్త ఎ.గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆ దేవాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను భక్తులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తులు తమ కోరికలు నెరవేరడంతో ఎవరో ఒకరు అన్నదానం చేస్తారన్నారు. బాబాను నమ్ముకున్నవారికి సుఖాలే తప్ప కష్టాలు ఉండవన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ సోమిరెడ్డి

టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 4 : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం డీఈఓ సోమిరెడ్డి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుచౌహన్ , సూర్యనాయక్, దశరథ్‌నాయక్, లావణ్య, ఎంఈఓ రాజునాయక్, మోహన్ , బాలునాయక్, హర్యానాయక్, శ్రీనివాస్, గంగ్యానాయక్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో పట్టణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్‌కు 200 గజాల స్థలంతో పాటు రూ.10లక్షలు నిర్మాణం కోసం ఇచ్చినందుకు సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు అష్టం అనంతరాములు, కార్యదర్శులు మ్యాకం రాంమోహన్ , పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వి.బాల్‌రాజ్, జున్ను సత్యనారాయణ, అఖిల భారత పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాల్‌రాజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులి అంజనమ్మ, అర్బన్ ఎంఆర్‌ఓ ప్రభాకర్‌రావు, రామస్వామి, సూర్యప్రకాశ్ , బుచ్చన్న, వగు, సత్యనారాయణ, కొంగరి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ

- **ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్**

పాలమూరు, జనవరి 4 : సమాజంలో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులను అన్ని విధాలా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నాయీ మిత్రమండలి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. నిరుపేద నాయి బ్రాహ్మణులు క్షౌరశాలల ఏర్పాటు చేసుకునేందుకు చేయూత అందిస్తామన్నారు. మహిళలకు బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక శిక్షణనిచ్చి వాటిని నెలకొల్పేందుకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. నాయి బ్రాహ్మణ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను నాయి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈర్లపల్లి అశోక్‌కుమార్, లాల్‌కోట అయ్యన్న, ఎం.జయరాములు, ఎల్.గంగాధర్, కిన్నెర ప్రభు, కృష్ణయ్య, పుల్లయ్య, లక్ష్మీకాంత్ , ఎస్.ప్రసాద్, మనిపాల రాము, రఘు, బుచ్చన్న, వేణుగోపాల్, ఎల్.కృష్ణమోహన్ , రాజశేఖర్, రాంచంద్రయ్య, జంపుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

వేతనాలివ్వాలని మున్సిపల్ కార్మికుల ఆందోళన

నారాయణపేట, జనవరి 4 : నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తగదని మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల అసోసియేషన్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం మూసి మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల విషయంలో చైర్‌పర్సన్, కమిషనర్‌లను సంప్రదించినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. గుత్తేదారు పనులను ఆగమేఘాల మీద అధికారులు చేసి పెడుతున్నారన్నారు. పనిముట్లు, దుస్తులు అందించాలని, కార్మికుల పీఎఫ్ క్లియరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అందించడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల ఆకస్మికంగా చనిపోయిన వారికి లబ్ధి చేకూరడం లేదన్నారు. కమిషనర్ సురేష్ ఫోన్లో కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి త్వరలోనే వేతనాలు అందిస్తామని హామీ నివ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రవి, సాయిలు, హన్మంతు, రమేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ ఆఫీస్‌లో పన్నులు చెల్లించాలి : డీటీఓ



లేబర్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న డీటీఓ

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 4 : పర్మిట్ ఉన్న ప్రతి రవానా వాహన యాజమానులు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసుకోకపోతే ఆర్టీఏకు సంబంధించిన సేవలు లభించవని డీటీఓ మమతప్రసాద్ అన్నారు. స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో గురువారం కార్మిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం లేబర్ శాఖలో వాహనదారులు పన్నులు చెల్లించి రెన్యూవల్ చేసుకోవల్సి ఉంటుందన్నారు. లేదంటే ఆర్టీఏ శాఖకు సంబంధించిన పన్నులు, టోకెన్లు మీ సేవ కేంద్రాల్లో జారీ చేయమన్నారు. అదేవిధంగా పర్మిట్ రెన్యూవల్‌కు, ఫిట్‌నెస్‌కు, హైర్‌పర్చేస్ అగ్రిమెంట్, డిప్లికేట్ ఆర్సీ, డిప్లికేట్ పర్మిట్‌లకు అనుమతి ఉండదన్నారు. లేబర్ శాఖలో ట్యాక్స్ చెల్లించకుండా నడిపిన వాహనాలను సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో వనపర్తి ఎంవీఐ నరేంద్రనాయక్, మహబూబ్‌నగర్ ఎంవీఐ శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, ఏఎంవీఐ సతీష్, ఆనంద్‌రెడ్డి, ఏఓ తదితరులున్నారు.

దేవరకద్ర

హస్నాపూర్‌లో ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం

భూత్పూర్, జనవరి 4: యువకులు కలిసికట్టుగా గ్రామాభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందని ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎల్.మహేష్‌అన్నారు. గురువారం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేపట్టారు. అనంతరం సమావేశంలో సర్పంచు కొండయ్య గ్రామాభివృద్ధి గురించి మాట్లాడారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తూ వ్యవసాయం, అక్షరాస్యత, మరుగుదొడ్ల నిర్మాణం, బాల్య వివాహాల నిర్మూలన స్వచ్ఛ భారత్‌ పై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆంజనేయరెడ్డి, ఓంకార్‌రెడ్డి, బచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీకుంట మండల అధికారుల ఫోన్‌ నెంబర్లు

తహసీల్దార్	-9000101476
ఎంపీడీఓ	- 8008901051
ఈఓ పీఆర్‌డీ	-8008366833
మెడికల్ ఆఫీసర్	-9494017618
ఎంఈఓ	- 7702775334
వీఏఎస్	-7702771368
ఏఓ	-7288894322
ఏఈఆర్‌డబ్ల్యూఎస్	9440588033
ఏఈ పీఆర్	-9515384477
ఏఈ ఎలక్ట్రిసిటీ	-9440813446
ఎస్ఐ	- 9490619618
ఏపీఎం(ఐకేపీ)	- 8790990647
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9603699379
ఎంసీఓ	- 9441627173
ఏపీఓ(ఈజీఎస్)	- 7095505265
వార్డన్‌ బీసీ హాస్టల్	9494269391
వార్డన్‌ ఎస్సీ హాస్టల్	9908532492
ఎస్ఓ(కేసీబీవీ)	- 8985728607

సినిమా గైడ్



రాఘవేంద్ర : ఎంసీఏ

కూరగాయల ధరలు



పచ్చిమిర్చి	40	కాకరకాయ	60
టమాట	08	చౌవులకాయ	60
వంకాయ	40	ఆలుగడ్డ	30
క్యారట్	80	ఉల్లిగడ్డ	50
బెండకాయ	40	క్యాప్సికమ్	60
బీరకాయ	60	దొండకాయ	40

శాఖాపూర్, బలీదుపల్లిలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

అడ్డాకుల, జనవరి 4: మండల పరిధిలోని శాఖాపూర్, బలీదుపల్లి గ్రామంలో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువైద్యాధికారులు, సిబ్బంది ఉచిత వేశారు. గత నెల 29 నుంచి ఈ నెల 13 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా రెండు గ్రామాలలో ఆ శాఖ సిబ్బంది రెండు బృందాలుగా పర్యటించి గేదెలు, పశువులకు టీకాలు వేయించారు. రైతులు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వారి పశువులకు వేయించాలని పశువైద్యాధికారి రాజేష్‌కన్న, పశువైద్య సహాయ అధికారి ఎస్.రాజు తెలిపారు. కార్యక్రమంలో జంగయ్య, మల్లయ్య, లక్ష్మయ్యతోపాటు శాఖాపూర్, బలీద్‌పల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

స్పందించాలంటే...
ప్రమాదం జరగాలా..?

- రోడ్లపైనే పంట నూర్పిళ్లు
- రాత్రి వేళల్లో పొంచి ఉన్న ప్రమాదాలు



రోడ్డుపైనే పంట నూర్పిడి చేస్తున్న రైతులు

చిన్నచింతకుంట, జనవరి 3: మండలంలో పంటనూర్పిళ్లు వాహనచోదకులను వణికిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనన్న గుబులు వెంటాడుతున్నది. మండలంలో ప్రధానంగా బండర్‌పల్లి, లాల్‌కోట, అప్పంపల్లి, ముచ్చింతల, దమాగ్నాపూర్, ఉంద్యాల, అల్లీపూర్ తదితర గ్రామాల్లోని ఆర్ అండ్ బీ రహదారులపై రోడ్డు కనిపించని విధంగా రైతులు ఆముధం, కంది, పత్తి, వరి తదితర పంటలకు సంబంధించిన నూర్పిళ్ళు వేయటంతో, వాహనాల రాకపోలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. దీంతో వాహనాలు వడపాలన్నా, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలుసరే మరి రాత్రి వేళల్లోనూ రైతులు పంటల కుప్పలను రోడ్డుపై వదిలేసి వెళ్లడంతో వాహనాలు రోడ్లపై వెళ్ళే సమయంలో పంటకుప్పలు కన్పించట్లేదు. దీంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురికావాల్సి పరిస్థితి దాపురించిందని ఆవేదన చెందుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం అల్లీపూర్ సమీపంలోని ఆర్ అండ్‌బీ రహదారిపైన పంటనూర్పిళ్లతో వాహనం అదుపుతప్పి ఒకరు దుర్మణం చెందారు. అధికారులు ఘటనలు జరిగినప్పుడు మాత్రమే ఉరుకులు, పరుగులు పెడతారు కానీ, మిగతా సమాయల్లో రోడ్డు భద్రతను పట్టించుకోవడంలేదని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడంలేదని ప్రజలు విస్మయం చెందుతున్నారు. నిత్యం ఎక్కడో ఒకచోట తరుచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో నిబంధనలకు విరుద్దంగా ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా పంట నూర్పిళ్లు వేయటం వల్ల ప్రమాదం అంచున ప్రయాణిస్తున్న విధంగా ఉంటుందని భయంతో రోడ్డుపై వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు రోడ్లపైన పంటల నూర్పిళ్లను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రోడ్లపైన పంటలనూర్పిళ్లుంటే చర్యలు

మండలంలోని రహదారులపైన రైతులు పంటలనూర్పిళ్లు వేస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీసీకుంట ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని అల్లీపూర్ గ్రామ సమీపంలో రైతులు వేసిన పంటల నూర్పిళ్ల వద్ద ఆకస్మిక తనిఖీలు చేయటం జరిగిందని, ఇందులో రెండు కంది పంటను తూర్పు పట్టే మి షన్లకు నోటీసులు జారీ చేసి, రూ. 500 జరిమానాలు విధించటం జరిగిందని తెలిపారు. ఇకపై రైతులు రోడ్లపైన పంటల నూర్పిళ్ళకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడుతామని తెలిపారు.

ఎస్ఐ, సీసీకుంట

దళారులకు ధాన్యం విక్రయించొద్దు

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్



కందులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్

దేవరకద్ర, జనవరి 4: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ రైతులకు సూచించారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు రూ. 5450 అందిస్తుందన్నారు. కొలగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసేందుకు వచ్చేప్పుడు ఆధార్‌కార్డు తీసుకురావాలని సూచించారు. సురెందర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చిన్నచింతకుంట, జనవరి 4: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినీలకు గురువారం వైద్య సిబ్బంది రవికుమార్, హన్మంతురావు, సురెందర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్‌లతో పాటు మిగితా వైద్య సిబ్బంది, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన దానిపై వారికి అవగాహన కల్పించారు.

సంక్షిప్త వార్తలు

సమస్యలపై గ్రామసభ

చిన్నచింతకుంట, జనవరి 4: మండలంలోని నెల్లికొండి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసర్పంచ్‌ శారద అధ్యక్షతన గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకుగాను గ్రామస్థులతో కలిసి ఆమె చర్చించారు. గ్రామంలో సాగునీరు, మరుగుదొడ్లు, వీటి లైట్లు, వంటి సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించారు.

దాసర్‌పల్లి గ్రామంలో పీయూ విద్యార్థుల సర్వే

చిన్నచింతకుంట, జనవరి 4: పాలమూరు యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రాకేష్, రాంకిషన్‌ , సంధ్రమిన్‌ , సరస్వతిలు గురువారం మండలంలోని దాసర్‌పల్లి గ్రామంలో సమస్యలు, వాటి వివరాలపై సర్వే నిర్వహించారు. స్థానిక సర్పంచు పార్వతమ్మతో కలిసి గ్రామాభివృద్ధి కమిటి, వారు అమలు చేయబోయే కార్యక్రమాలను తెలుసుకున్నారు. నివేదికను యూనివర్సిటీ ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తామని విద్యార్థులు వివరించారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తి చేయాలి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

దేవరకద్ర, జనవరి 4: ప్రతిఒక్క గ్రామంలో కూడా వందశాతం మరుగుదొడ్ల పనులను పూర్తి చేయాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అధికారులకు, గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని జీన్‌గరాల గ్రామంలో మరుగుదొడ్ల పనులను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి దగ్గర మరుగుదొడ్లను నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి రూ. 12వేల నిధులు అందిస్తామని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చాలని పేర్కొన్నారు. గ్రామంలోని మరుగుకాల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, ఏపీఓ భారతి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నచింతకుంట, జనవరి 4: మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో టీపీఎస్‌యూ, టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్లను వేరు వేరుగా ఆయా సంఘాల నేతలతో కలిసి ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీఎస్‌యూ నాయకులు నాగరాజు, సురేష్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు భాస్కర్, స్వాతి, చిన్న రాయుడు, పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలున్నారు.

జూ. ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ ఆధ్వర్యంలో..

భూత్పూర్, జనవరి 4: ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో గురువారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫ్యాన్స్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు ఫెరోజ్, మండల అధ్యక్షుడు భాస్కర్, అమిస్తాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్, అభిమానులు రమేష్, శివ, నరెందర్, జహంగీర్, ముస్తాక్, వెంకటేష్, తిరుపతి, అశోక్‌బాబు, నర్సింహులు, నరేష్, పాండు, చింటు, అఫ్రోజ్, అంజి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలి: ఎంపీపీ

మరికల్, జనవరి 4: సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని ఎం పీపీ శశికళ కోరారు. గురువారం మండలంలోని ఇబ్రహీం పట్నం గ్రామం లో ఎనX ఆర్ ఈజీఎస్ కింద మంజూరైన రూ.3 కోట్లతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచX లక్ష్మీ రామస్వామి, ఉప సర్పంచX రవి, బుచ్చప్ప, రామస్వామి, ముకుందారెడ్డి, గోపి, ఎంపీ టీసీ వీరన్న, వార్డు సభ్యుడు పాపిరెడ్డి పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

భూమి ఒకే సర్వే నెంబర్‌లో ఉంటే

రైతుకు లాభం: కలెక్టర్



గ్రామ సభలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

కోయిలకొండ, జనవరి 4: విరాసతX పొందే రైతులు తమకు వచ్చే భూమిని ఒకే సర్వే నెంబర్‌లో భూమి వచ్చేలా చూసుకోవాలని, అప్పుడే రైతులకు లాభాలు ఉంటాయని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆయన హాజరై మాట్లాడారు. రైతులు విరాసతX పొందేటప్పుడు అన్ని సర్వే నెంబర్లలో భూమిని ముక్కలు ముక్కలుగా పంచుకోవడం వల్ల వ్యవసాయం చేసుకోలేక తీవ్రంగా నష్టపోతారని, ఇది గమనించి వారికి వచ్చే భూమిని ఒకే సర్వే నెంబర్‌లో వచ్చేలా చూసుకుంటే వ్యవసాయం చేసుకోవడానికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో తమ పిల్లలకు కూడా ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు రైతులకు సర్దిచెప్పి వారికి న్యాయం చేయాలని సూచించారు. అలాగే గ్రామాలలో ప్రతి ఇంటికి ఇంకుడుగుంత నిర్మించుకొని మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు, హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేయాలని, అప్పుడే గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. బిల్లుల కోసం మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మిస్తే సహించేది లేదని, వారిపై కేసులు నమోదు చేస్తానన్నారు. ముందుగా గ్రామ పంచాయతీ, అంగనX వాడీ భవనాల ముందు ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు నిర్మించాలని సర్పంచX కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దశరథ్‌రెడ్డి, తహసిల్దార్ సువర్ణరాజు, ప్రత్యేక అధికారి రాంచందర్‌రావు, సర్వేయర్ గోపి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

కోయిలకొండ, జనవరి 4: మండలంలోని రాంపూర్ గ్రామంలో గల పాఠశాలను డీఈఓ సోమిరెడ్డి గురువారం తనిఖీ చేశారు. అంతకుముందు కలెక్టర్‌కు గ్రామస్థులు ఒకే పాఠశాల భవనంలో రెండు పాఠశాలలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో డీఈఓను పంపించి విచారించమని కోరారు. అందులో భాగంగా ఆయన పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలలోని సిబ్బందిని, రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. అందరు ఒప్పుకుంటే రెండు పాఠశాలలను ఒకే పాఠశాలగా క్లబ్ చేస్తానని తెలిపారు.

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్‌ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్‌ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

ప్రక్షాళనను సద్వినియోగం చేసుకోండి: తహసీల్దార్

మరికల్, జనవరి 4: భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దాంర్ చంద్రశేఖర్ కోరారు. గురువారం మండలంలోని మాదారంలో సమగ్ర భూ ప్రణాళన సందర్భంగా గ్రామ సభను నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచX దస్తన్న, ఆర్‌ఐ గోపాల్‌రెడ్డి, గోవర్ధన చారీ, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బైక్‌పై మంత్రాలయానికెళ్ళిన అంబేద్కర్ యూతX సభ్యులు

ధన్వాడ, జనవరి 4: ధన్వాడ గ్రామానికి, తమ కుటుంబాలకు అన్ని విధాలా మేలు కల్గాలని భగవంతుడిని కోరేందుకు ధన్వాడ పాత దళితవాడకు చెందిన 34మంది అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు 15ద్విచక్ర వహనాలపై గురువారం మంత్రాలయంకు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎర్ర ఆంజనేయులు, బాలయ్య, పి.ఆంజనేయులు, బాల్‌రాజ్, నర్సింహ, రాజు, తిరుమలేష్, వెంకటయ్య, దయ్యాల రాజు, పర శురాములు, భాస్కర్, నాగరాజు, ఆంజనేయులు, భాను, బాలు, నరేష్ ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ క్యాలెండర్ ఆవిష్కరణ

కోయిలకొండ, జనవరి 4: మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని రాంకొండ వద్ద గల బ్రహ్మంగారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు లేనిదే గతంలో రైతులు ఉండేవారు కాదని, వారు చేసిన పనిముట్లతో రైతులు వ్యవసాయం చేసే వారని కొనియాడారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జిల్లా నాయకులు వడ్ల శేఖర్‌చారి, ఎంపీపీ స్వప్న, సింగిల్‌విండో చైర్మెనX శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

మంత్రిని పదవి నుంచి తొలగించాలి: మాలమహానాడు

ధన్వాడ, జనవరి 4: బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని తిరగ రాస్తామని వివాదస్పద వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అనంతX కుమార్ హేగ్డేను తక్షణమే మంత్రి వర్గం నుంచి తొలగించాలని మాల మహానాడు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొదిగిరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గోటూర్‌లో జరిగిన మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్ కుమార్, సాయిరాం, బాబు, రామాంజనేయులు, గోపాల్, మొగులయ్య, కతలయ్య, ఎనX .ఆంజనేయులు, రాజు, రాము పాల్గొన్నారు.

ఎమ్మార్సీలో ఎస్‌ఎంసీ సభ్యులకు శిక్షణ

దామరగిద్ద, జనవరి 4: స్థానిక ఎమ్మార్సీలో గురువారం ప్రభుత్వ పాఠశాలలోని ఎస్‌ఎంసీ సభ్యులకు ఎంఈఓ వెంకటయ్య అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణ బాధ్యతలు అనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో జీహెచX ఎం ప్రభాకర్, మల్లికార్జునX గౌడ్, రమేష్, సీఆర్పీలు ఊసెనప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ధన్వాడ, జనవరి 4: ఘండలంలోని రాం కిష్టాయిపల్లి, మడిగల మూలతండా, చీరల న ర్సయ్య తండా, పులిరాళ్ల తండాలో గురువారం పశు వైద్య అధికారులు గాలికుంటూ వ్యాధి సోకకుండా పశువులకు టీకాలు చేశారు. కా ర్యక్రమంలో రాం కిష్టాయిపల్లి సర్పంచX డీక్యా నాయక్, పశు వైద్య అధికారి ప్రేంచందర్, జే వీఏ రవి, స్టాప్ అసిస్టెంట్‌లు మహాదేవ్, వెం కటయ్య తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులో మోటార్.. మహిళలకు ఇబ్బందులు

దామరగిద్ద, జనవరి 4: దామరగిద్ద కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు తాగునీటి ఎద్దడి నివారణ కోసం పాఠశాల సమీపంలో వేసిన సోర్సుబోరు కొన్నినెలల క్రితం కాలిపోయింది. నాటి నుంచి మోటారు మరమ్మత్తుకు నోచుకోక పోవడంతో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో విధులు నిర్వహిస్తున్న మహిళలు మోటారు మరమ్మత్తుకు ఏ ఒక్కరు స్పందించక పోవడంతో చేసేది లేక అరకిలో మీటరు పొడవున ఓ బస్తాలో మోటారును వేసుకొని ఐదు మంది మహిళలు ఈడ్చుకుంటూ పాఠశాలకు మరమ్మత్తు కోసం తీసుకువస్తున్న దృశ్యం ఆంధ్రజ్యోతి కెమెరా గురువారం క్లిక్ అన్పించింది. ఈ విషయమై వారిని ప్రశ్నించగా మోటారు తెచ్చేవారు ఎవరూ లేక తామే మోటారును పాఠశాలకు తరలించినట్లు చెప్పారు.



మోటారును గోనె సంచిలో వేసుకొని పాఠశాలకు తీసుకెళ్తున్న మహిళలు

ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా : ఎస్‌ఆర్‌రెడ్డి

దామరగిద్ద, జనవరి 4: ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో మిషనX భగీరథ వాటర్ ట్యాంకు నిర్మాణం పనులకు భూమి పూజ చేసిప్రారంభించారు. మద్దెల్ బీడ్‌లో గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దామరగిద్ద, ఉడ్మల్‌గిద్దలో టీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేశారు. దామరగిద్దలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైంద న్నారు. 40ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ నాలుగేళ్లలో జరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంతోనే అన్నిరంగాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులకు అందేలా చూడాల న్నారు. పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు వారు చేసిన పనిని బట్టి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం దామరగిద్ద గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం జిల్లా కార్యదర్శి పుట్టి ఈదప్ప, బాపనX పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌లు తమ అనుచరులతో ఎమ్మెల్యే ఎస్ ఆర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి, బీజేపీ టీడీపీ నుంచి పలువురు కార్యకర్తలు టీఆర్ ఎస్‌లోకి చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బాబన్న, మత్స్య కార సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, మత్స్యకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల ప్రకాష్, మత్స్యకార సంఘం డైరెక్టర్ చింతల వెంకటయ్య, ఎంపీపీ కిష్టప్ప, విండో అధ్యక్షుడు హన్మీరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎం.అశోక్, తిప్పన్న, కన్కిరెడ్డి, బక్క నర్సప్ప, నీలి మాణిక్యప్ప, సరాఫ్ నాగరాజ్‌తో పాటు ఆయా మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా లలితాబాయి వర్ధంతి

నారాయణపేటరూరల్, జనవరి 4: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాబాయి వర్ధంతి వేడుకలను గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ స్వగృహంలో ఆమె చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బోయలక్ష్మణ్, ప్రభాకర్‌వర్ధన్, సిద్రామప్ప, మన్నెవెంకట్రాములు, రఘురామయ్య గౌడ్, వినోద్, రాజేశ్వరి, జయమ్మ, గోపాల్, సతీష్ గౌడ్, మిర్చి వెంకటయ్య పాల్గొన్నారు.

శివాలయం దగ్గర తీరిన నీటి ఎద్దడి

ధన్వాడ, జనవరి 4: కుసానX పల్లి శివాలయం దగ్గర నీటి ఎద్దడి తీరింది. గ్రామానికి చెందిన వ్యాపారి శివకుమార్ తనతాత కుర్వ బంగి తాయప్ప జ్ఞాపకార్థం రూ.1.20లక్షలతో మినీ వాటర్ ట్యాంక్‌ను నిర్మించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్, జనవరి4: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

దాడులు అప్రజాస్వామికం

నారాయణపేటరూరల్, జనవరి 4 : భీమాకోరేగావ్ యుద్ధం జరిగి 200ల ఏళ్ళు పూర్తైన సందర్భంగా మహారాష్ట్రలో దళితులు నిర్వహించిన సంస్మరణ సభలో దళితులపై జరిగిన దాడులు అప్రజాస్వామికమని అంబేద్కర్ ఆదిజంబన రాష్ట్ర కోకన్వీనర్ జి.నారాయణ, వివిధ సంఘాల నాయకులు కె.కాశీనాథ్, వెంకట్రాములు, శరణప్పలు గురువారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

'పశువులకు టీకాలను వేయించండి'

నారాయణపేట రూరల్, జనవరి 4: మండల పరిధిలో పశువులకు ముందస్తు చర్యల్లో భాగంగా వేస్తున్న గాలికుంటు టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి శ్రీనివాస్ గురువారం ఓప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని శ్యాసన్ పల్లి, పేరపళ్ళ గ్రామాలతో పాటు స్థానిక పళ్ళా బుజుర్గులో జరిగే కార్యక్రమంలో రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు.

విహార యాత్రలో విద్యార్థులు

ధన్వాడ, జనవరి 4: ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విహార యాత్రలో భాగంగా గురువారం తమిళనాడు రాష్ట్రానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాములు, గజానంద్, తాటి నర్సప్ప, సంగీత, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో అభివృద్ధి పనులు

రాజేంద్రనగర్, జనవరి 4 : పట్టణంలోని 5వ వార్డు పరిధిలో గల శ్రీనివాసకాలనీలో గురువారం మురుగు కాలువ నిర్మాణ పనులను కౌన్సిలర్ కట్టా రవికిషన్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో విడతల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల సహకారంతో ముందుకెళ్తామన్నారు.



నువ్వుల సద్ది

వంటా వార్పు

- **పుష్కలంగా పోషకాలు లభ్యం**
- **తక్కువ సమయంలో తయారీ**

పాలమూరు, జనవరి 4 : దేవతకు నైవేద్యం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. అమ్మవారికి సమర్పించాక భక్తులందరు ఆరగిస్తారు. అయితే ఆ నైవేద్యంలో పోషకాలు, విటమిన్లు అధికంగా ఉంటే అంతకుమించి ఏం కావాలి. పట్టణంలోని పాతతోట వద్ద గల బంగారు మైసమ్మకు పండుగల సమయంలో ఇష్టమైన ప్రసాదంగా 'నువ్వుల సద్ది'ని సింగుదాసు లావణ్య తయారు చేసి పెడుతోంది. చిన్నప్పటినుంచి ఆమెకు దీనిపై మక్కువ ఎక్కువ. దేవతకు నైవేద్యం పెట్టిన తర్వాత కుటుంబ సభ్యులతో పాటు ఇతరులకు పంచి పెడతారు. తక్కువ ఖర్చుతోనే మామూలు సమయాల్లోనూ ఎవరైనా తయారు చేసుకుని తినవచ్చని ఆమె చెబుతోంది. 20నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చని వివరిస్తోంది. దేవతకు ఇష్టమైన ఆహారం, భక్తులకు ఆరోగ్యం నువ్వుల సద్ది తయారీ ఎలాగో డిప్లమా చదువుతోన్న లావణ్య మాటల్లోనే..

నువ్వుల సద్దికి కావలసిన పదార్థాలు

తెల్లనువ్వులు	పావుకేజీ
బియ్యం	పావుకేజీ
ఎండుమిర్చి	10
దనియాలు	మూడు టీస్పూన్లు
మినపపప్పు	ఐదు టీ స్పూన్లు
అల్లం వెల్లుల్లి	ఒక్కటీ స్పూను
కరివేపాకు, జీలకర్ర, నూనె, ఉప్పు, పసుపు మిశ్రమం	రెండు టీ స్పూన్లు

తయారీ విధానం..

తెల్లనువ్వులు, ఎండుమిర్చి, దనియాలు, మినప పప్పు పెంచుపై వేగించి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత మిక్సీలో వేసుకోవాలి. పావుకేజీ బియ్యంతో అన్నం గంజి వార్చి పక్కన పెట్టుకోవాలి. కరివేపాకు, జీలకర్ర, నూనె, ఉప్పు, పసు పు(గరం మసాలా మిశ్రమం)ను కలిపి వేడి చేసి మిక్సీలో వేసుకోవాలి. ఇప్పుడు పెద్ద బాణాలి తీసుకుని కొద్దిగా నూనె వేసి.. అది వేడి అయ్యాక అందులో గరం మసాలా మిశ్రమం, వార్చిన అన్నం వేసి ఉమ్మనివ్వాలి. దీంతో నువ్వుల సద్ది సిద్ధమవుతుంది.


సింగుదాసు లావణ్య


ఆరగించడానికి సిద్ధమైన నువ్వుల సద్ది

ఉపయోగాలు..

పెద్దల కాలంలో నువ్వుల నూనెను వంటల్లో అధికంగా వాడటంతో ఆరోగ్యంగా ఉండేవారం. పోషకాలు అధికంగా ఉండడంతోనే నువ్వులను పవర్‌హౌజ్‌గా పిలుస్తారు. నువ్వుల్లో తయామిన్, ఐరన్, మినరల్స్, క్యాల్షియం, విటమిన్ -ఈ సమృద్ధిగా ఉంటాయని వైద్యులు చెప్తారు. నువ్వులు వాడడంతో గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. ఫైబర్ అధికంగా ఉండటంతో చెడుకొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. ప్రతిరోజు నల్లని నువ్వులు తినడం వల్ల వయసు తగ్గినట్లు కనిపిస్తారు. శరీరంపై ఉండే మచ్చలు తొలగిపోతాయి, చర్మక్యాన్సర్‌ను నివారిస్తుందని న్యూట్రిషియన్లు చెబుతున్నారు. ఉపయోగాలు ఉండడంతో బ్యూటిషియన్లు నువ్వుల నూనెను అధికంగా వాడుతున్నారు.

సంక్షిప్త వార్తలు

బుడగ జంగాల కాలనీ సమస్యలకు నిలయం : టీ-మాస్

పాలమూరు, జనవరి 4 : బుడగ జంగాల కాలనీ పూర్తిగా సమస్యలకు నిలయంగా మారిందని టీ-మాస్ ఫోరం నాయకులు బి.చంద్రకాంత్, ఆదివిష్ణు, తిరుమలయ్య, అరుణ, నవాబ్, రమేష్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. టీ-మాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా సామాజిక అంశాలు, ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ బండమీదిపల్లిలోని బుడగ జంగాల కాలనీలో సమస్యలనేకం ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. చలికాలంలోనే తాగునీటి సమస్య ఈ విధంగా ఉంటే వేసవి పరిస్థితి ఏంటోనని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో దోమల తీవ్రత అధికంగా ఉందని, సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

ఎరుకల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : ఎరుకల ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్‌ను గురువారం జిల్లా పరిషత్ సీఈఓ కొమురయ్య జడ్పీ చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పర్వతాలు, భీమయ్య, లాల్‌కోట శ్రీనివాసులు, ఆర్.రాములు, కె.రమణయ్య, వెంకటస్వామి, హన్మంతు, శేఖర్, వెంకటేష్ తదితరులున్నారు.

నేడు సీనియర్ సిటీజన్ ఫోరం పట్టణ సమావేశం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : స్థానిక వెంకటేశ్వర కాలనీలోని శ్రీరామకృష్ణ సేవా సమితిలో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు సీనియర్ సిటీజన్ ఫోరం పట్టణ సమావేశం నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు ఎస్.జగపతిరావు, నాగభూషణం గురువారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ సిటీజన్ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పీడీకి సమ్మె నోటీస్

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : ఈనెల 17న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలంగాణ అంగన్ వాటీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సభ్యులు గురువారం పీడీ శంకరాచారికి సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పని చేస్తున్న స్కీం వర్కర్స్‌కు సంబంధించి 20 సమస్యలు పరిష్కరించాలని దేశ వ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు.

'ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోండి'

భగీరథకాలనీ, జనవరి 4 : మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్పీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఉపకార వేతనాలు పొందేందుకు ఈ-పాస్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రెన్యూవల్, తాజా వాటితో పాటు పెండింగ్‌లో ఉన్న 2014-15, 2015-16, 2016-17లగాను కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు సంబంధించిన అర్హత గల దరఖాస్తులను ఈ-పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న హైదర్‌అలీ

'త్రిపుల్ తలాక్‌పై కేంద్రం వైఖరి సరికాదు'

పాలమూరు, జనవరి 04 : త్రిపుల్ తలాక్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హైదర్‌అలీ అన్నారు. ఆ పార్టీ స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇస్లాంలో షరియత్ ప్రకారం తలాక్ ఇవ్వడానికి ఒక పద్ధతి ఉంటుందన్నారు. కొంతమంది తమ స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సర్దార్, ఎండీ జహంగీర్, అబ్దుల్ సమద్ తదితరులున్నారు.

ఆర్యవైశ్య మహిళా భవన్ కు రూ.10 లక్షలు

పాలమూరు, జనవరి 4 : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే నిధుల నుంచి ఆర్యవైశ్య మహిళా మండలి భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు కేటాయించినట్లు సంఘం అధ్యక్షురాలు సంబు బాలామణి, మార్కెట్ యార్డు చైర్మన్ సి.రాజేశ్వర్, కొండూరు రాజయ్య, సంబు మధుసూదన్ లు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో ఆర్యవైశ్యులు కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజిక సేవ చేస్తున్న తీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 4 : ఆర్యవైశ్య పట్టణ మహిళా మండలి భవన నిర్మాణానికి తన నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేసినందుకు మండలి అధ్యక్షురాలు బాలామణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో శ్రీనివాస్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలోని ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అధికారికంగా తెలంగాణ రాష్ట్ర సమితి అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తుందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని ఆయన పేర్కొన్నారు.


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు, నాయకులు

నేడు మత్స్యకారుల చలో శంషాబాద్

- **తెలంగాణ మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య**


సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

పాలమూరు, జనవరి 4 : మత్స్య వృత్తి రక్షణ, మత్స్యకారుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం శుక్రవారం శంషాబాద్ జిల్లా కేంద్రంలో మత్స్యకార మహాగర్జన నిర్వహించనున్నట్లు చేపడుతున్నట్లు తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శంషాబాద్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి సుమారు ఐదు వందల మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలన్నారు. తెల్ల చేపలకు రూ.150, నల్ల చేపలకు రూ.400లు ధర ప్రభుత్వమే నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత మత్స్యవృత్తి రక్షణ పరిరక్షణ, మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం చట్టం చేయాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ.మూడు వేల కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. జల వనరులపై పూర్తి హక్కులు, లీజులు నిర్ణయించే అధికారం మత్స్యకారులకే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మత్స్య సంపదకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) ఆర్కిమెడిస్ సూత్రం

3. 'ప్రపంచంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్సుకతను కలిగించే విలువ

8. సెక్స్‌టెంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంబించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకెట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరమా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్విజిషన్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) ఆల్బెర్టీ అండ్ ఆల్బెర్టీ

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళిక సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుష్ట నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి-------
4) -------గ్యాస్ తరగని--------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరియు జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్

వామ్నీకామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నీకామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.


What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్ లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

క్రైమ్ వార్తలు

ఇద్దరి రిమాండ్

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 4 : హత్యాయత్నం కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు. డిసెంబర్ 31న తిమ్మసానిపల్లిలో కత్తులతో దాడి చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన వరద రవి అతని సోదరుడు వెంకన్నను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ ఎస్సై ఖాజాఖాన్ తెలిపారు.



అంజమ్మ మృతదేహం

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

- అదనపు కట్నం కోసం వేధింపులు

అచ్చంపేట అర్బన్, జనవరి 4: అత్త వేధింపులు తాళలేక వివాహిత మహిళ పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా అచ్చం పేట మండలం బొమ్మన్ పల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ బాబ్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం... బొమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన ఆలేటి అంజమ్మ(25) కొంతకాలంగా భర్త నిరంజన్, బావ వెంకటయ్య, అత్త నిరంజనమ్మ తరచూ అదనపు కట్నం కోసం వేధిస్తుండేవారని.. బుధవారం రాత్రి కూడా ఘర్షణ పడడంతో మనస్తాపానికి గురైంది. ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకుంది. చుట్టుపక్కల ఉన్నవారు గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృ తురాలు అన్న వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. అంజ మ్మకు కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి వార్తకు స్పందించిన ఎమ్మెల్యే చిట్టెం

నర్వ, జనవరి 4: నర్వ సింగిల్ విండో కందుల కొనుగోలు కేంద్రానికి సంబంధించి గురువారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో ఫోన్లో మాట్లాడారు. అవగాహన లేని వారు రైతులకు టోకెన్లు అందించకుండా ఆన్ లైన్ లో సమాచారం పొందుపరచకుండా కందులు కొనుగోలు చేయడం పట్ల సిబ్బందిని ప్రశ్నించి, బిల్లులు ఎలా రైతులకు అందిస్తారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

పదేళ్ల తర్వాత..

- తప్పిపోయిన మహిళ ఆచూకీ లభ్యం
- ఎస్పీకి ఫేస్‌బుక్ ద్వారా బీహార్ స్వచ్ఛంద సంస్థ సమాచారం
- కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

ధరూరు, జనవరి 4: మతిస్థిమితం లేని ఓ మహిళ పది సంవత్సరాల క్రితం తప్పిపోయి ఇప్పుడు తన కుటుంబానికి చేరింది. బీహార్ రాష్ట్రంలోని బగల్‌పూర్ గ్రామంలో మతిస్థిమితం లేని ఓ మహిళ జీవనం సాగిస్తుండేది. ఆ రాష్ట్రానికే చెందిన సంకల్పన హ్యూమన్ వెల్ఫేర్ సొసైటీ వారు ఆమెను గుర్తించి వివరాలు సేకరించారు. ఆమె జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రం సమీపంలోని చింతరేవుల గ్రామవాసిగా తెలిపింది. దీంతో ఆ సొసైటీ సభ్యులు ఫేస్‌బుక్ ద్వారా గత నెల 28వ తేదీన గద్వాల జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్‌కు సమాచారం అందించారు. స్పందించిన ఎస్పీ చింతరేవుల గ్రామంలో సమాచారం సేకరించగా హుసేన్ బిగా గుర్తించారు. కాగా, ఆమెకు కుమారుడు ఆర్ఫాన్ తో పాటు ఓ కుమార్తె నగిన ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఆమెను రప్పించడానికి బీహార్ రాష్ట్రానికి కుమారుడితో పాటు కానిస్టేబుల్ ఇస్మాయిల్‌ను ఇచ్చి ఆ మరుసటి రోజే పంపారు. కొడుకు తల్లిని గుర్తించి, తమ తల్లికి గతంలో మతిస్థిమితం లేనికారణంగా ఇక్కడకు వచ్చిందని వారికి తెలిపాడు. వెంటనే సొసైటీ సహకారంతో గురువారం ఇక్కడికి తీసుకువచ్చారు. ధరూరు ఎస్ఐ మురళీగౌడు, ఏఎస్ఐ కేశవరావులు తల్లిని కొడుకుకు అప్పగించారు. 10 సంవత్సరాల క్రితం తప్పిపోయిన తమ తల్లి ఆచూకీ లభ్యం కావడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సకాలంలో స్పందించిన ఎస్పీ విజయ్‌కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ధరూరు ఎస్ఐ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

బాలానగర్, జనవరి 4: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్‌ఈడబ్ల్యూ కన్ స్ట్రక్షన్ అకాడమీ ముందు జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం శంకర్‌పల్లిగూడ గ్రామానికి చెందిన మాధవరెడ్డి (60), అదే మండలం కక్కులూరు గ్రామానికి చెందిన పూర్ణచందర్‌రావులు తమ సొంత పనుల నిమిత్తం షాద్‌నగర్ వైపు నుంచి జడ్చర్ల వైపు కారులో ప్రయాణిస్తున్నారు.

బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి శివారులోకి రాగానే ప్రమాదవశాత్తు కారు ముందు టైర్ పగిలి డివైడర్‌ను దాటి జడ్చర్ల నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న లారీ ముందు భాగంలో ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు, స్థానికులు గంటకుపైగా శ్రమించి శవాలను నుజ్జునుజ్జైన కారులోంచి బయటకు తీశారు. మృతుల బంధువుల ఫిర్యాదుల మేరకు పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఏఎస్సై గోపాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు

పత్తి మిల్లులపై ఐటీ దాడులు

- అయిజలో మూడు, గద్వాలలో పదింటిలో తనిఖీలు
- గృహాల్లో కూడా సోదాలు

గద్వాల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలోని కాటన్ సీడు మిల్లులపై గురువారం ఐటీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయిజలో మూడు మిల్లులు, గద్వాలలో పది మిల్లుల్లో ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. మిల్లుల కార్యాలయాల్లోని రికార్డులను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆయా మిల్లుల యజమానుల ఇండ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. సీడు ఆర్గనైజర్లకు, విత్తన కంపెనీలకు మధ్య ఉన్న లావాదేవీల్లో పొరపాట్లు దొర్లుతున్నాయనే సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలియవచ్చింది. దాడుల సమాచారం వెల్లడించడానికి ఐటీ అధికారులు నిరాకరించారు. గద్వాలలో ఉన్న పది మిల్లుల్లో రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. కాటన్ సీడులో విత్తన సాగులో ప్రతియేటా రూ.వెయ్యికోట్ల మేర లావాదేవీలు జరుగుతాయని వీటికి సంబంధించిన లెక్కలు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖకు, ఐటీ అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ విత్తన కంపెనీలు, సీడు ఆర్గనైజర్లు కలిసి కాటన్ సీడ్‌ను వ్యవసాయ ఉత్పత్తులుగా చలామణిచేస్తూ.. ప్రభుత్వానికి కోట్ల రూపాయల పన్నులు ఎగవేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకే హైదరాబాద్ నుంచి ఆరుగురితో కూడిన ఒక బృందం వచ్చి అన్ని చోట్ల దాడులు నిర్వహించింది.



ఐటీ దాడులు నిర్వహించిన ఎన్ ఆర్ ప్రాసెసింగ్ మిల్లు



చేతిస్పర్శతో ముఖ్య అతిథి జడ్జిని గుర్తిస్తున్న అంధుడు

ఘనంగా లూయి బ్రెయిలీ జయంతి

మహబూబ్‌నగర్, జనవరి 4: అంధుల జీవితాలలో వెలుగులు నింపేలా లూయి బ్రెయిలి బ్రెయిల్‌లిపిని కనుగొన్నారని, ఆయనను స్మరించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని జడ్జి శ్రీవిద్య అన్నారు. లూయిస్ బ్రెయిలి జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో ప్రపంచ బ్రెయిల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లూయిస్ బ్రెయిలి చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

ఉపాధ్యాయుడైన లూయి బ్రెయిలి అంధ విద్యార్థుల కోసం బ్రెయిల్‌లిపిని కనుగొన్నాడని, దీనివల్ల ఎంతో మంది అంధులు అక్షరాస్యులుగా మారుతున్నారని, చేతి స్పర్శద్వారా అక్షరమాలను తెలుసుకొని చదువుకునే లిపిని కనుక్కోవడం వల్ల అంధులు విద్యను అభ్యసించే అవకాశం పొందుతున్నారన్నారు. అన్ని భాషలలోను ఈ లిపి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. బ్రెయిల్ చుక్కలను తాకుతూ అక్షరాలను రాయడం, చదవడం చేస్తుంటారని, ఇది ఒక గొప్ప లిపి అని పేర్కొన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ చైర్మెన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓం హర హర నమశివాయ

- ఆలయాల్లో శివస్వాముల సందడి



అభిషేకం చేస్తున్న శివస్వాములు

అలంపూర్, జనవరి 4: దక్షిణ కాశిగా పిలువబడే ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల్లో గురువారం శివస్వాముల సందడి నెలకొంది. మండల దీక్షమాల 41వ రోజు స్వీకరించే శివస్వాములు ఓం హర ఓం నమశివాయ అంటూ.. స్వామివారి ఆలయంలో అభిషేకాలు చేస్తూ.. మాలధారణ స్వీకరించారు. 41 రోజుల పాటు (మహాశివరాత్రి వరకు) నిత్యం స్వామి వారి పూజలు చేస్తూ.. మాలధారణ వేసుకున్న శివస్వాముల దీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మనువాదం రాజ్యమేలుతోంది

- రాష్ట్రంలో 93శాతం సబ్బండవర్గాలు పాలితులు
- 7శాతం ఉన్న వారు పాలకులా..?
- అంబేద్కర్ జాతర రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్



అంబేద్కర్ జీపు జాతర కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధాకర్

బిజినేపల్లి జనవరి 4: స్వాతంత్ర్యం సిద్ధించి 70ఏళ్లు గడచినా రాష్ట్రంలో మనువాదం రాజ్యమేలుతోందని పూలే, అంబేద్కర్ జాతరకమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ దుయ్యబట్టారు. పూలే, అంబేద్కర్ జీపు జాతరను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో ప్రారంభించారు. కార్యక్రమాన్నుద్దేశించి సుధాకర్ మాట్లాడారు. రాజకీయంగా, సామాజికంగా బహుజనులను అణిచివేస్తున్నారన్నారు. మహనీయులు పూలే, అంబేద్కర్, పెరియార్ నారాయణస్వామి ఆలోచన విధానాలకు వ్యతిరేకంగా మనువాదులు అధికారంలోకి వస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని పాలిస్తున్న మనువాదులు దళితుల ఓట్లను కొల్లగొట్టేందుకు డా.అంబేద్కర్‌ను గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు తప్ప ఆచరించడంలేదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కలిస్తే 93శాతం ఉన్నా 7శాతం ఉన్న వారు రాజ్యమేలుతున్నారన్నారు. రాష్ట్ర రాజకీయాలు చూస్తే తోకనే గొర్రెను ఆడిస్తుందనే చందంగా ఉందన్నారు. ఏప్రిల్ 29న ఆదివారం మహనీయుల జయంతి ఉత్సవాలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మంగి విజయ్, నాగరాజుగౌడ్, లక్ష్మయ్య, మస్తాన్ మాదిగ, దశరథం, మహేందర్, రాజయ్య, రాజు, పరుశరాములు, రాంచందర్, వెంకటేష్, మౌలాలి తదితరులు ఉన్నారు.

'బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించండి'



విద్యార్థితో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

దేవరకద్ర, జనవరి4 : గ్రామాల్లో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్‌నుంచి దేవరకద్రకు కలెక్టర్ వస్తుండగా చౌదర్‌పల్లి స్టేజీ సమీపంవద్ద దేవరకద్ర ఉర్దూమీడియంస్కూల్లో 9వ తరగతి చదువుతున్న మౌలానా, అతడి తమ్ముడు ఖాజా (3వ తరగతి) మేకలను కాస్తుండగా చూసి పాఠశాలకు తీసుకొచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ చిన్నకిష్టన్న, శివకుమార్, ఎస్సై అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఢిల్లీ బృందం తనిఖీ



అచ్చంపేట నగర పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఢిల్లీ బృందం

అచ్చంపేట, జనవరి 4: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై గురువారం నగర పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ బృందాలు మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లో స్వచ్ఛ పర్యక్షణపై తనిఖీ నిర్వహించి తగు నివేదికల ఆధారంగా డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ వెంకటస్వామి తెలిపారు. ఉమ్మడి జి ల్లాలో రెండు చోట్ల ఈ తనిఖీ బృందాలు పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయని వివరించారు. ఈ బృందంలో ఢిల్లీకి చెందిన అనిల్‌కుమార్, బి.భూపాల్‌లు ఉన్నారు. ఉదయం నగర పంచాయతీ కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వీటి ఆధారంగా నగర పంచాయతీ పరిధిలోని 20వార్డుల్లో ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వారివెంట నగర పంచాయితీ కమిషనర్, సిబ్బంది ఖాన్ , జాకీర్, వెంకటయ్య, బజార్, జగదీష్ ఉన్నారు.

వేపచెట్టు నుంచి కారుతున్న కల్లు



వేప చెట్టుకు కల్లు కారుతుండడంతో బకెట్ కట్టిన దృశ్యం

చారకొండ, జనవరి 4: నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండలోని శ్రీరాంనగర్(బంగ్లా) కల్వకుర్తి-దేవరకొండ ప్రధాన రహదారి పక్కనున్న వేపచెట్టు నుంచి రెండ్రోజులుగా కల్లు (పాలు) కారుతుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈత, తాటి చెట్లకు కట్టినట్లు వేప చెట్టుకు కూడా బకెట్ కట్టారు. బకెట్లో పడిన కల్లును కొంతమంది సీసాల్లో నింపుకుని తీసుకెళ్తున్నారు. సృష్టిలో కొన్ని చెట్లకు కల్లు కారడం సహజమేనని కొందరు, బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లు జరుగుతోందని మరికొందరు పేర్కొంటున్నారు. ఏదేమైనా వేప చెట్టునుంచి కారే పాలలో మంచి ఔషధగుణముంటుందని పలువురు పేర్కొంటున్నారు.

వార్తలు



పత్తిచేనులో తడిసిన పత్తి

తెగిన కేఎల్ఐ పిల్ల కాల్వ.. తడిసిన పత్తి

మిడ్జిల్, జనవరి4 : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జి మండలం కొత్తూర్ శివారులోని కేఎల్ఐ పిల్లకాల్వను గుర్తుతెలియని వ్యక్తులు తెంచివేయడంతో నీరు చేరి పొలాల్లో ఉన్న పత్తితోపాటు చెట్టుపైన ఉన్న పత్తి కూడా తడిసి ముద్దయిందని రైతు ఆంజనేయులు గురువారం తెలిపారు. తన నాలుగున్నర ఎకరాల్లో పత్తి సాగుచేశామని, కూలీల కొరత ఉండటంతో పత్తిని తీసి చేనులో ఉంచామని. తమ పొలంపై ఉన్న కేఎల్ఐ కాల్వను తెంచడంతో సుమారు 6క్వింటాళ్ల పత్తి సంచులు తడిసి రూ.40వేల మేర నష్టం వాటిల్లిందని, కాల్వను తెంచిన వారిని గుర్తిం చి తనకు న్యాయం చేయాలని రైతు కోరారు.



విత్తనాలు ఏరుతున్న కూలీలు

- విత్తన కంపెనీల మాయాజాలంపై కదిలిన ఐటీ అధికారులు
- ఏక కాలంలో నాలుగు మిల్లులపై దాడులు
- యజమానుల ఇళ్లలోనూ సోదాలు
- రైతులకు ఇచ్చే వడ్డీ పత్రాల పరిశీలన..!
- సీఎం ఆదేశాలతోనేనా..?
- వరుస తనిఖీలతో వ్యాపారుల గుండెల్లో దడ

'కాటన్'పై ఐటీ

ఆంధ్రజ్యోతి, గద్వాల జనవరి 4: జోగులాంబ గద్వాల జిల్లాలో రెండున్నర దశాబ్దాలుగా కాటన్ సీడ్ సాగవుతోంది. క్రమంగా ఐదు ఎకరాల నుంచి 45 వేల ఎకరాలకు విస్తరించింది. నేడు ఏడాదికి రూ.వెయ్యి కోట్ల టర్నోవర్ జరిగే పరిశ్రమగా మారిందంటే అతిశయోక్తి కాదు. అయితే కాటన్ సీడ్ సాగు చేసే రైతులకు విత్తన కంపెనీలు, బ్యాంకులు చేయూత అందించకపోవడంతో సీడ్‌మెన్ ఆర్గనైజర్ల వ్యవస్థ పురుడు పోసుకుంది. రైతులకు పెట్టుబడి రూపంలో ఇచ్చే డబ్బుకు రూ.రెండు శాతం వడ్డీ తీసుకొని ఆర్గనైజర్లు అప్పులు ఇస్తున్నారు. కాటన్ సీడ్ ప్రాసెసింగ్, విత్తనాలతోపాటు వచ్చే పత్తి, విత్తన శుద్ధికి డీ లింటేషన్ వ్యవస్థకు మూడు పురుషులుగా కొనసాగుతున్నారు. కాటన్ సీడ్ సాగుకు రైతుకు పెట్టుబడి వడ్డీలు, విత్తనాల కొనుగోలుకు తగ్గింపు ధరలు నడ్డి విస్తున్నాయని రైతు సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. సీడ్ అర్గనైజన్లు ఎనిమిది రకాల లాభాలు అర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

బోర్డులు లేని విత్తన కంపెనీలు..

గద్వాలలో 11 విత్తన కంపెనీలు కోటీ ప్యాకెట్ల పత్తి విత్తనాలను ఉత్పత్తి చేయడానికి ముందుకు వచ్చాయి. ఆర్గనైజర్లను మధ్య వర్తులుగా చేసుకొని తమ కార్యాలయాలకు బోర్డులు లేకుండా ఏర్పాటు చేసుకున్నాయి. ఏ కంపెనీ కింద ఎంత మంది రైతులు సాగు చేస్తున్నారో వ్యవసాయ శాఖకు లెక్కలు ఇవ్వడం లేదు. ఇలా రైతుల వద్ద సేకరిస్తున్న విత్తనాలకు లెక్క పత్రం లేకుండా తరలించుకపోతున్నాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల, ఇటిక్యాల మండలాల్లో నిర్వహించిన దాడుల్లో రూ.7 కోట్లు చేసే అనుమతి లేని విత్తనాలు పట్టుబడ్డాయి. ఈ క్రమంలోనే ఐటీ అధికారులు దాడులు నిర్వహించడం ప్రస్తుతం చర్చగా మారింది.



జిన్నింగ్‌కు సిద్ధంగా ఉన్న పత్తి

లెక్కల్లో తేడాలు తేలాల్సిందే..!

ప్రతియేటా ఆర్గనైజర్లు చూపించిన లెక్కలకు తల ఊపి నజరానాలు తీసుకుంటూ సంతాకలు పెడుతారనే ఆరోపణలు ఉన్నాయి. తొలిసారిగా ఐటీ శాఖ గద్వాల కాటన్ సీడ్ మిల్లులపై ఏక కాలంలో నాలుగు మిల్లులపై దాడులు నిర్వహించింది. రికార్డులను స్వాధీనం చేసుకొని యజమానుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో లెక్క చూపించకుండా రెండు శాతం వడ్డీకి ఇస్తున్న సొమ్ముకు రికార్డులు ఉన్నాయా లేదా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. పత్తి కొనుగోళ్లు, బేళ్ల లెక్కలు మాత్రమే రికార్డుల్లో చూపిస్తున్నట్లు సమాచా రం. అనేక రకాల లావాదేవీలకు సంబంధించిన రికార్డులు లేవనే ఆరోపణలపైనే దాడులు నిర్వహించారని తెలియ వచ్చింది.

సీఎంకు ఫిర్యాదుతోనేనా..?

సీఎం కె.చంద్రశేఖర్ రావుకు రైతు సంఘాలు ఫిర్యాదు చేయడం వల్లే ఐటీ అధికారులు కదిలినట్టు తెలుస్తోంది. కాటన్ సీడ్ సాగులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఈ మధ్యనే ఒక నివేదికను స్వయంగా కలిసి ఇచ్చారని తెలిసింది. ఈ మేరకు కాటన్ సీడ్‌లో అసలు ఏమి జరుగుతుందనే విషయంపై పూర్తి స్థాయి నివేదిక తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ ఇప్పటికే కాటన్ సీడ్‌పై దృష్టి సారించగా గురువారం ఐటీ శాఖ రంగంలోకి దూకింది. త్వరలో పర్యావరణ శాఖ కూడా రంగంలోకి దిగనుందని తెలియ వచ్చింది. సీఎంకు ఇచ్చిన ఫిర్యాదుతో కాటన్ సీడ్‌లో జరుగుతున్న అక్రమాలు ఇప్పటికైనా బయట పడతాయో లేదా అనేది వేచి చూడాలి మరి.

- తీగలాగిన వాచ్ స్వచ్ఛంద సంస్థ
- విజిలెన్స్ విచారణతో కదులుతున్న డొంక
- పట్టుకుంటే అవినీతి మరకలే..!
- నిధులు రికవరీ చేయాలనే డిమాండ్

పాలమూరు మున్సిపాల్టీ అవినీతిపై రచ్చ



మహబూబ్‌నగర్, జనవరి 4, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ నిధుల వినియోగంలో పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుందనే సమాచారంతో వాచ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డి.ప్రవీణ్‌కుమార్ మున్సిపల్ కమిషనర్‌గా దేవ్‌సింగ్ నాయక్ బాధ్యతలు చేపట్టిన సెప్టెంబర్ 2015 నుంచి ఆగస్టు 2017 వరకు వెచ్చించిన నిధుల వినియోగం వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా నిధుల దుర్వినియోగమైన తీరు, ఇష్టారీతి చెల్లింపులుపై సమగ్ర నివేదికను తయారు చేశారు. ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టాయని, ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, నిధులను రికవరీ చేయించాలని సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, శాఖ ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదులు చేశారు. ప్రధానంగా శానిటేషన్ కార్మికుల ఖర్చులు, పైప్‌లైన్ల మరమ్మతులు, ఎన్ ఎంఆర్, వర్క్ ఇన్ స్పెక్టర్, ఏఈల పేరుతో నిధుల వినియోగం, పంప్‌సెట్ల మరమ్మతులు, తాగునీటి రవాణా, మున్సిపల్ వాహనాలకు డీజిల్ వినియోగం, చేతిపంపుల మరమ్మతులు, సబ్‌మెర్సిబుల్ మోటార్ల మరమ్మతులు, ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్ల అద్దెలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పేరుతో, పార్కుల అభివృద్ధి పేరుతో నిధుల ఖర్చులపై దాదాపు వేయి అంశాలతో కూడిన సమగ్ర సమాచారాన్ని ఈ ఫిర్యాదులో నమోదు చేశారు. సీఎం పేషీ వరకు ఫిర్యాదు చేసినా స్పందన రాకపోవడంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు విచారణ కోసం ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు సైతం విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కౌన్సిల్‌లో అధికార పక్షం, కమిషనర్‌పై ఆరోపణలు పెరగడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ సైతం తమ హయాంలోనే కాకుండా, గత పాలకవర్గం హయాంలో జరిగిన నిధుల వినియోగంపై కూడా విచారణ జరపాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీకి ఫిర్యాదు చేసింది. గత రెండేళ్లలో మున్సిపల్ కౌన్సిల్ ద్వారా రూ.63 కోట్ల నిధులే ఖర్చు చేశామని, ఇందులో రూ.30 కోట్లు ఉద్యోగుల వేతనాలకు చెల్లించామని, మరో రూ.30 కోట్లు విద్యుత్ బకాయిలు చెల్లించామని, రూ.23 కోట్లతో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొనగా, వాచ్ సంస్థ, ప్రతిపక్ష సభ్యులు మాత్రం ఈ వాదనను కొట్టిపారేస్తున్నారు. ఇష్టారీతి నిధులు ఖర్చు చేశారని, విజిలెన్స్ విచారణ పూర్తయితే అన్ని విషయాలు బయటకు వస్తాయని పేర్కొంటున్నారు.

పట్టుకుంటే అవినీతి మరకలే..

మున్సిపాల్టీ నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులకు చెక్కులు ఇవ్వడంతో పాటు, అధిక నిధులు ఖర్చు చేసిన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. క్లాక్ టవర్ సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద రిన్నోవేషన్ పనులకు గాను రూ.5,44,837 ఆగస్టు 1 2015న చెక్ (నెంబర్ 1476)ను మున్సిపల్ ఏఈ పేరున ఇచ్చారు. మున్సిపాల్టీ ద్వారా జరిగే పనులను కాంట్రాక్టర్లు, ఏజెన్సీలకు అప్పగించి, ఆయా సంస్థలకే నిధులు ఇవ్వాల్సి ఉండగా, ఇక్కడ అందుకు విరుద్ధంగా ఏకంగా మున్సిపల్ ఉద్యోగి పేరునే చెక్ విడుదల చేయడం అడ్డగోలు వ్యవహారానికి మచ్చుతునకగా పేర్కొనవచ్చు. వినాయక చవితి, బక్రీద్ ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య నిర్వహణ పనులకు గాను 50 మంది కూలీలను నియమించినందుకు రూ.5.73,300 లను 22 సెప్టెంబర్ 2016న విడుదల చేశారు. ఈ పనులన్నీ మున్సిపాల్టీ శానిటేషన్ సిబ్బందితోనే చేయించారని, ఈ నిధులు పూర్తిగా దుర్వినియోగమయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి.

సీఎం శంకుస్థాపన చేసిన పార్కు అభివృద్ధి పేరునా నిధుల

రామయ్యబౌలిలో మున్సిపల్ పార్కు అభివృద్ధికి ఒక కాంట్రాక్టర్‌కు 17 జూలై 2015న చెక్ నెంబర్ 1457 ద్వారా రూ. 5,00,000, అదే కాంట్రాక్టర్‌కు అదే యేడాది ఆగస్టు 19న చెక్ నెంబర్ 1658 ద్వారా మరో రూ.4,10,145 ఇచ్చారు. తిరిగి ఇదే పార్కు అభివృద్ధికి 17 డిసెంబర్ 2016న చెక్‌నెంబర్ 15929 ద్వారా మరో రూ.5 లక్షలు విడుదల చేశారు. మొత్తం ఈ పార్కు అభివృద్ధికి రెండేళ్లలో రూ.14.10 లక్షల నిధులు ఖర్చు చేయడంలో అవినీతి స్పష్టంగా కనిపిస్తోందనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఇన్ని నిధులు ఖర్చు చేస్తే రెండేళ్లలో పార్కు అత్యంత అద్భుతంగా తయారవ్వాల్సి ఉంటే, అక్కడ ప్రహరీగోడ, మట్టి నింపడం తప్ప ఇతర కార్యకలాపాలేవీ జరగలేదు. ఇటీవల ఇదే పార్కు అభివృద్ధికి మళ్లీ మున్సిపల్ మంత్రి కే తారకరామారావు శంకుస్థాపన చేయడం గమనార్హం.

సాంకేతిక లోపాలతో సమాచారంలో తేడాలు

మున్సిపాల్టీలో నిధుల వినియోగంలో దుర్వినియోగంపై వస్తున్న ఆరోపణలు ఉద్దేశపూర్వకమేనని సరెండర్‌కు గురైన కమిషనర్ కొట్టిపారేస్తున్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తు కింద ఇచ్చిన సమాచారంలో సాంకేతిక పొరపాట్లతో కొన్ని లెక్కలు పొరబడ్డాయని, వాటిని సాకుగా చూపుతూ అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. మున్సిపాల్టీ నిధులు వినియోగంపై ప్రతి రూపాయికీ తమవద్ద లెక్క ఉన్నదని చెబుతున్నారు. కౌన్సిల్ ఆమోదంతోనే నిధులు ఖర్చు చేశామని, విజిలెన్స్ విచారణకు అవసరమైన అన్ని రికార్డులు అందిస్తామని చెప్పారు.

దుర్వినియోగమైన నిధులు రికవరీ చేయాలి

పాలమూరు మున్సిపాల్టీలో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది. చేయని పనులకు ఖర్చు చేసినట్లు నిధులు కాజేశారు. ఈ విషయమై మేం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు అన్ని వివరాలతో నివేదిక అందించాం. అవినీతిలో భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులను శిక్షించడంతో పాటు, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని కోరుతున్నాం.

- ప్రవీణ్‌కుమార్, వాచ్ సంస్థ ప్రతినిధి



పవర్ బోర్లు, పంపుసెట్ల ఏర్పాటులో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు

పట్టణంలో తాగునీటి పవర్ బోర్ల ఏర్పాటులోనూ పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. బీకేరెడ్డి కాలనీలో ఒక బోరువెల్ తవ్వకంతో పాటు, అందులో 5 హెచ్ పీ మోటార్‌ను ఏర్పాటు చేసినందుకు గాను, 4 నవంబర్ 2015న చెక్ నెం 2110 ద్వారా రూ.6.16 లక్షలు విడుదల చేశారు. వార్డు నెంబర్ 12లో 1.5 హెచ్ పీ సామర్థ్యం గల సబ్‌మెర్సిబుల్ పంప్‌సెట్ ఏర్పాటుకు, డెలివరీకి రూ.13.40 లక్షలతో చెక్ అందజేశారు. అదేవిధంగా శివాలంయం వద్ద 1.5హెచ్ పీ సామర్థ్యంగల సబ్ మెర్సిబుల్ పంపు ఏర్పాటు, డెలివరీకి రూ.92,810 చెక్ ఇచ్చారు. ఒకే రకమైన పంపుల ఏర్పాటు పనులకు వార్డు 12లో రూ.13.40 లక్షలు, శివాలయం వద్ద పనులకు రూ.92,810 ఖర్చు చూపించడంతో ఇక్కడ అవినీతి స్పష్టంగా కళ్లకు కడుతోంది.



పెద్దపులి పద్దు

- ఈ నెల 22 నుంచి లెక్కింపు ప్రారంభం
- జాతీయ స్థాయిలో నాలుగేళ్లకోసారి జరగనున్న సర్వే
- అటవీ ప్రాంతంలో 394 సీసీ కెమెరాల ఏర్పాటు
- శాస్త్రీయంగా చేపట్టనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి వెల్లడి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ జనవరి : దేశంలోనే ప్రసిద్ధి చెందిన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో పులుల గణనకు సంబంధించి సన్నాహాలు మొదలయ్యాయి. జాతీయ స్థాయిలో పెద్ద పులులు, చిరుతల సంఖ్యను తెలుసుకోవడంతో పాటు వన్యప్రాణుల సంరక్షణను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు జాతీయ స్థాయిలో ప్రతి నాలుగేళ్లకు ఒకసారి గణనను నిర్వహిస్తారు. అత్యంత శాస్త్రీయ పద్ధతి జరిగే పెద్ద పులుల గణనకు సంబంధించి అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.


లక్ష 75 వేల హెక్టార్ల విస్తీర్ణంలో నల్లమల

మొత్తం 2.75 లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలో మన రాష్ట్రానికి సంబంధించి ఒక లక్ష 75 వేల హెక్టార్ల భూభాగం ఉంది. తెలంగాణలోని నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్, గుంటూరు, ప్రకాశం జిల్లాలు సరిహద్దు ప్రాంతాలుగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నల్లమల్ల అటవీ ప్రాంతం గుండా దాదాపు 120 కిలోమీటర్ల దూరం వరకు కృష్ణానదీ పరీవాహక ప్రాంతం ఉండడం కారణంగా ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సంచారం అధికంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు 2013లో జరిగిన జాతీయ స్థాయిలో పులుల గణనలో నల్లమ్మల అటవీ ప్రాంతంలో 17 పెద్ద పులులు, 102 చిరుత పులులు ఉన్నట్లు నిర్ధారించారు. ఆ తర్వాత నాలుగేళ్లకు మళ్లీ ఇప్పుడు గణన చేపట్టనున్నారు. పెద్దపులులు, చిరుతల పునరుత్పత్తి ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అవకాశం ఈ గణన ద్వారా తెలిసే అవకాశాలు ఉన్నాయి.

22 నుంచి ప్రారంభం

నల్లమల్లలో పులుల గణనకు ఈ నెల 22 నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఫారెస్టు సిబ్బందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని డిసెంబర్‌లోనే పూర్తి చేసారు. లక్ష 75 వేల హెక్టార్లలో విస్తరించి ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని పులుల గణన కోసం ప్రత్యేక గ్రిడ్‌లుగా విభజించారు. ప్రతి రెండు చదరపు కిలో మీటర్లను ఒక గ్రిడ్‌గా గుర్తించిన అటవీ శాఖ అధికారులు, ఆయా ప్రాంతాలలో పులులు, చిరుతల సంచారం వాటి అరుపులు వినిపించే ప్రాంతాన్ని ప్రత్యేకంగా క్రోడీకరిస్తారు. జనవరి 22 నుంచి 29 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. వారం రోజుల పాటు జరిగే ఈ గణనలో శాస్త్రీయంగా నిర్ధారించేందుకు 394 సీసీ కెమెరాలను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఏర్పాటు చేసారు. వీటి ద్వారా వచ్చే ఫుటేజ్‌లను బెంగళూరులోని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీకి పంపిస్తారు. ఏప్రిల్ వరకు పులులు, చిరుతల అడుగు జాడలకు సంబంధించి అధ్యయనం పూర్తి అయిన తర్వాత జూన్ లో పులులు గణనకు సంబంధించిన గణాంకాలను కేంద్రప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తుంది.

ఏర్పాట్లు పూర్తి



నల్లమల్లలో జనవరి 22 నుంచి ప్రారంభం కానున్న పులుల గణనకు సంబంధించి ఏర్పాటు పూర్తి చేసాం. పెద్ద పులులు, చిరుతలకు సంబంధించి శాస్త్రీయంగా సేకరించాల్సిన ఆధారాలపమా సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం. ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేసాం. వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి పూర్తి స్థాయలో చర్యలు తీసుకుంటున్నందున వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నాం. పులుల గణనకు సంబంధించి ఎక్కడా ఏలాంటి ఆవాంతరాలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాం.

- జోజి, అటవీశాఖ జిల్లా అధికారి

ముత్యాల ముగ్గు..



21 చుక్కలు
11 వచ్చేవరకు
మధ్యచుక్క



19 చుక్కలు
3 వరుసలు
3 వచ్చేవరకు
సరి చుక్క



అశ్విని లక్ష్మీ, పరిమళాపురం, నారాయణపేట





19 చుక్కలు
19 వరుసలు

బి. సుగుణ
నారాయణపేట

చక్కని చుక్కల ముగ్గులకు ఆహ్వానం

చుక్కల ముగ్గులు ముచ్చటగా తెల్లకాగితంపై వేయండి.. చక్కని రంగులు నింపండి.. మీ స్మార్ట్‌ఫోన్‌తో మంచి ఫొటో తీసి మాకు వాట్సాప్‌లో పంపించండి. మేము ప్రచురిస్తాం. మీ ఫోటోను జత చేయడం మరచిపోకండి.

9573780107
9866922730

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.

డీజే బుడతడు!



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి



అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి





నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



మంద కృష్ణను విడుదల చేయాలి

మక్తల్‌టౌన్, జనవరి4: మందకృష్ణ అరెస్టును నిరసిస్తు గురువారం అంబే ద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో రాస్తారోకో, నిరసన నిర్వహించారు. ఎన్ ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు నగేష్, మండల అధ్యక్షుడు అర్జున్ రాజ్‌లు మాట్లాడుతూ గత 23 ఏళ్ల నుంచి శాంతి యుతంగా ఉద్యమం చేస్తున్నా చట్ట విరు ద్ధంగా అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కర్రెం అంజీ, శివరాజ్, భూమారెడ్డి, పి.అంజి, బుడగజంగం నాయకులు కళ్యాణ్‌రాజ్, రాజు, వివేక్, రమేష్, భీమేష్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్

వెంకటరమణ :	ఎంసీపీ
రాఘవేంద్ర :	2కంట్రీస్

మద్దూర్

సత్యనారాయణ :	ఆక్సిజన్

కోస్గి

శ్రీలక్ష్మి :	ఎంసీపీ

వైద్య శిబిరం విజయవంతం

కోస్గి, జనవరి 4: జిల్లా అంధత్వ నివరణ సంస్థ, కోస్గి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యం లో గరువారం కోస్గి ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరం విజయ వంతమ్మైయింది. 68మందికి పరీక్షలు చేయగా 18 మందిని అపరేషన్ కు జిల్లా కేంద్రంలోని రాంరెడ్డికంటి ఆసుపత్రికి తరలించినట్లు వైద్యుడు భాస్కర్‌గౌడ్ తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరికుమార్, కార్య దర్శి ఓంప్రకాష్, నరేష్, రాజేష్, ఆనంద్‌రెడ్డి, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి

ఊట్కూర్,జనవరి 04: మక్తల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిప్రస్‌పల్లిలో రూ. 5లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సాగునీరు ఇవ్వగలిగామని అన్నారు. ఊట్కూర్ మండలానికి కూడా సాగునీరు అందిస్తామని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచి నీళ్ళు ఇవ్వడానికి పనులు కొనసాగుతున్నాయని డిసెంబర్ వరకు ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని గ్రామాలకు గతంలో సీసీ రోడ్లకు రూ. 74లక్షలు మంజూరు చేయించానని ఈ సంవత్సరం కూడా సీసీరోడ్లు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సూర్యప్రకాష్‌రెడ్డి. వైస్ ఎంపీపీ విజ యసింహరెడ్డి, సర్పంచులు కిష్టమ్మ, భీంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సోనియా, కృష్ణార్జున్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అరవింద్‌కుమార్, మాజీఎంపీపీ వెంకట్రామ్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, బస్వరాజ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



తిప్రస్‌పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్నా ఎమ్మెల్యే

వామ్మో మొసలి.. తస్మాత్ జాగ్రత్త



లంకాల ఊర చెరువులో మొసలి ఉందని సూచిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన గ్రామస్థులు

నర్వ, జనవరి 4: మండలంలోని లంకాల గ్రామ ఊర చెరువులో ఆరడుగుల మొసలి సంచరింస్తుందని గ్రామస్థులు భయాం దోళనలకు గురౌతున్నారు. దీంతో చెరువు కట్టపై మొసలి ఉంది జర జాగ్రత్త అనే బోర్డును గ్రామస్థులు ఏర్పాటు చేశారు. గ్రామ సమీపంలోని ఊర చెరువులో రోజు రోజుకు నీటిమట్టం తగ్గుతుండడంతో మొసలి ఆహారం కోసం కట్టపైకి వచ్చి సంచరించడాన్ని చూసిన గ్రామస్థులు భయాభ్రాంతులకు గురౌతున్నారు. ఇటీవల బహిర్భూమికి వెళ్లిన యువకులకు మొసలి కన్పించడంతో వారు గ్రామస్థులకు విషయం వివరించారు. మత్స్యకారులు చేపలుపట్టడానికి చెరువులోకి వెళ్లడానికి భయపడుతున్నారు. మొసలి ఎక్కడ స్వాహా చేస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చి చెరువులో మొసలి ఆచూకిని కనుక్కోని తీసుకెళ్లాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎల్ఈడీ బల్బులను వినియోగించుకోవాలి

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్న కిష్టప్ప

కోస్గిరూరల్, జనవరి 4: ప్రభుత్వం అందించే సబ్సిడి ఎల్ఈడీ బల్బులను వినియోగించుకోవాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్న కిష్టప్ప కోరారు. గురువారం పట్టణంలో తిరుమల ఎలక్రికల్ షాప్‌లో ఎల్ఈడీ బల్బులను ఆయన విడుదల చేశారు. ఆయన మట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాల మేరకు రెడ్‌కో సంస్థ మార్కెట్‌లో రూ. 120 విలువ చేసే బల్బులను సబ్సిడిపై రూ.65కే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, లక్ష్మణ్, మల్లయ్యగౌడ్, హైబ్లతిదులు పాల్గొన్నారు.



ఎల్ఈడీ బల్బులను ప్రారంభిస్తున్న దృశ్యం

ఈ నెల 9 నుంచి క్రిక్రెట్ టోర్నమెంట్

ఊట్కూర్,జనవరి 4: మండలం లోని పులిమామిడి గ్రామంలో ఈ నెల 9 నుంచి మండలస్థాయి క్రికేట్ టోర్న మెం ట్ నిర్వహిస్తున్నట్లు చిట్టెంయూత్ నాయ కులు నక్క కృష్ణ, పి. అంజి, అంజ నేయు లు గురువారం ఒకప్రకటనలో తెలిపారు.

రెండో విడత భూప్రక్షాళన

ఊట్కూర్ జనవరి 4: మండల పరిధిలోని ఎడవెల్లి, బిజ్వార్, పెద్ద పొర్ల, ఓబ్లపురం గ్రామాల్లో గురువారం రెండవో విడత గ్రామసభలను నిర్వహించారు. రెవెన్యూ అధికారులు తహల్దార్ తిరుపతయ్య, నాయబ్ తహసీల్దార్ నాగన్న, ఆర్ఐ సతీష్‌కుమార్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కాళప్పల నాయకత్వంలోని సర్వే బృందలే నిరార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మల్లేష్, భీంరెడ్డి, రాజు, శివ లింగమ్మలు, విర్ఓలు సుధాకర్‌రెడ్డి, సిద్దప్ప, భీమయ్య, సాయిబన్న, గ్రామ నాయకులు నారాయణ రెడ్డి, అంజనేయులుగౌడ్, కాశిమప్ప, సాయిలు, విఆర్ఏలు తిరుపతి, శివరాజ్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బిజ్వార్‌లో మాట్లాడుతున్నా ఆర్ఐ

నేడు అయ్యప్ప మహాపూజ

మక్తల్ టౌన్, జనవరి 4: స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్ర వారం ఉదయం 11 గంటలకు అయ్యప్ప స్వామి 35వ మహాపూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు అశోక్‌గౌడ్, అనిల్‌లు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరింది టీఆర్ఎస్ కార్యకర్తలు కాదు

మద్దూర్, జనవరి 3: ఎమ్మెల్యే సమ క్షంలో హైదరాబాద్‌లో బుధవారం టీఆ ర్యస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వచ్చిన వార్తను టీఆర్‌యస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ జిలాని, బాల్ చంద్రిక గౌడ్ గురువారం ఖండించారు కాంగ్రేస్‌లో చేరింది టీఆర్ఎస్ క్యాకర్తలు కాదని వారు స్పష్టం చేశారు.

లంకాలలో మిషన్ భగీరథ పనుల అడ్డగింత



ఇరువర్గాలను సమూదాయిస్తున్న సర్పంచ్

నర్వ, జనవరి 4: లంకాల గ్రామస్థులకు కేటాయించిన స్థలంలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణం పనులను ప్రారంభిస్తుండగా అదే గ్రామానికి చెందిన దళిత యువకులు అడ్డుకున్నారు. గ్రామస్థుల కథనం మేరకు అదే గ్రామంలోని దళితులకు ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల స్థలాన్ని కేటాయించింది. ఐతే ప్రభుత్వ స్థలంలో మిషన్ భగీరథ పథకం కింద రూ.25 లక్షలతో 1.20 లక్షల లీటర్ల సామర్థ్యంతో మంజూరైన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం పనులను కాంట్రాక్టర్ చేపట్టేందుకు చర్యలు తీసుకొని పూజలు చేపట్టారు. దీంతో ఆగ్రహించిన యువకులు శ్రీనివాసులు, ఈసు కుమార్, బైని శేఖర్, జాలీం కుర్మన్న తదితరులు మాట్లాడుతూ సర్వే నంబర్ 646/2లో 80/43 గజాల స్థలాన్ని ప్రభుత్వం 2011లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించగా అందుకు సంబంధించిన ధృవపత్రాలు సైతం తమవద్ద ఉన్నాయన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మండ్ల చిన్నయ్య, ఉపసర్పంచ్ శ్రీదర్‌శెట్టిలు ఇరు వర్గాలతో చర్చించారు. ఇక్కడ పనులు జరిగేందుకు వీల్లేదని ఇతర స్థలంలో ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టాలని యువకులు అన్నారు.

సంక్షిప్తంగా..

సీసీ కెమెరాలపై అవగాహన

కృష్ణ, జనవరి 4: కృష్ణ గ్రామంలో ఏర్పాటు చేయబోయే సీసీ కెమెరాల గురించి గురువారం ఎస్ఐ రామకృష్ణ ప్రజలకు అవగాహన కల్పించారు. అవాంఛనీయ సంఘటనలు, చోరీలు, ఇసుక రవాణా తదితర వాటిని అరికట్టడడంతో పాటు సంబంధిత నిందితులను పట్టుకునేందుకు ఉపయోగ పడుతాయన్నారు. ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు.

క్యాలెండర్ విడుదల



క్యాలెండర్ విడుదల చేస్తున్న దృశ్యం

మక్తల్‌టౌన్, జనవరి4: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ లక్ష్మీ నారాయణ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆసంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు మహా సభలలో కేసీఆర్ తెలుగు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని, పండితులు, పీఈటీలను అఫ్‌గ్రేడ్ చేస్తూ జీఓను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు నాగరాజు, సభ్యులు కతలయ్య, రాములు, వెంకటస్వామి, సంజీవ్ కుమార్, నిజామొద్దిన్ , హన్మంతు, ఫజల్, చంద్రశేఖర్, అశోక్, రాంగోపాల్, కాసమల్లి, తమ్మన్న, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్..

నర్వ, జనవరి 4: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 2018 తపస్ క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ బాలరాజు, జీహెచ్ ఎంలు ఆడెమ్స్, విజయ భాస్కర్‌రెడ్డిల చేతుల మీదుగా ఉపాధ్యాయులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా, మండల నాయకులు గోవర్దన్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సూర్యప్రకాష్, రవికుమార్, బాలస్వామి, హారీశ్ , విక్టర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్..

పీఆర్టీయూ టీఎస్ మండలశాఖా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి విష్ణు వర్దన్ గౌడ్‌ల ఆధ్వర్యంలో 2018 పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను నర్వ ఎమ్మార్సీ ఆవరణలో విడుదల చేశారు.

మహిళ కడుపులోంచి కణితి తొలగింపు

కల్వకుర్తి అర్బన్, జనవరి 4: పట్టణంలోని సీబీఎం ఆస్పత్రిలో ఓ మహిళ కడుపులోంచి 3 కేజీల కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించారు. గురువారం కడ్తాల్ గ్రామానికి చెందిన సైదమ్మ(26) ప్రస్తుతం ఆగోగ్యంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

నేడు గ్రామసభలు

హన్వాడ, జనవరి 4: మండలంలోని మూడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయినోనిపల్లి, పెద్దదర్పల్లి, చిన్నదర్పల్లి గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఆమె తెలిపారు. భూ ప్రక్షాళన పూర్తయిన సందర్భంగా పూర్తి భూముల వివరాలతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ

అటవీశాఖ అభివృద్ధికి కృషి

▸▸ మక్సుమొద్దిన్

మహ్మదాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి



గండీడ్, జనవరి 4: మండలంలోని ఫారెస్ట్ రేంజ్ అధికారి పరిధిలో ఉన్న అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని రేంజ్ అధికారి మక్సుమొద్దిన్ అన్నారు.

ఫారెస్ట్‌రేంజ్ పరిధిలో చెట్లను అక్రమంగా నరుకుతున్నా మీరు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి ?

ఎవరైనా అక్రమంగా చెట్లను నరుకుతున్నారని మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఫారెస్ట్‌రేంజ్ పరిధిలో ఎన్ని నర్సరీలు కొనసాగుతున్నాయి ? వాటిలో ఎన్ని లక్షల మొక్కలు పెంచుతున్నారు?

మా రేంజ్ పరిధిలో సుమారు 5 నర్సరీల్లో ఆరులక్షల మొక్కలు పెంచుతున్నాం.

మీ కార్యాలయంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా ?

మా కార్యాలయంలో 14 పోస్టులకు గాను ముగ్గురు విధుల్లో ఉన్నారు. 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని త్వర లో పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. ఇందులో ఒక సెక్షన్ ఆఫీసర్, 10 బీట్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇట్టి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించాం.

మండలం నుంచి అక్రమంగా కలప తరలిస్తున్న మీరు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి?

మండలం నుంచి ఎక్కడైనా అక్రమంగా కలప తరలిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్‌చేసి కేసు నమోదు చేస్తాం.

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

డబుల్‌రోడ్డుతో సులువు ప్రయాణం

▸▸ రూ.20.5 కోట్లతో పూర్తి అయిన వేపూర్, హన్వాడ రోడ్డు

హన్వాడ, జనవరి 4: ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రయాణించే వేపూర్‌కు వెళ్లే వాహనదారులకు డబుల్‌రోడ్డు పూర్తి అవడంతో ప్రయాణం సులువైంది. ఇటీవల రూ. 20.5 కోట్లతో హన్వాడ నుంచి వేపూర్ వరకు 15 కి.మీ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి పనులుచేపట్టారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవతో పనులు ఆరు నెలల్లోపే పూర్తి అయ్యాయి. అటుగా వెళ్లే వాహనదారులంతా డబుల్‌రోడ్డు పూర్తి కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గొండ్యాల్, వేపూర్, కొత్తాబాద్‌తో పాటు ఇతర గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి రావడం సులభంగా ఉంటుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటి సంరక్షిస్తే రోడ్డు మరింత అందంగా కనిపిస్తుందంటున్నారు. ఈ దారితో పాటు ఇప్పటికే దాదాపు మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పూర్తి అయిన డబుల్‌రోడ్డు



గుంతల బాధ తప్పింది

డబుల్‌రోడ్డు పనులు పూర్తి కావడంతో ప్రయాణం సులువుగా సాగుతుంది. గతంలో గోతులు పడ్డ రోడ్డుపై వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లం. ప్రస్తుతం ఆ గుంతల బాధ తప్పింది. కానీ మహబూబ్‌నగర్ రోడ్డు బాగలేదు. అది కూడ బాగు చేస్తే బాగుంటుంది.

- శ్రీనివాసులు



ఎమ్మెల్యే కృషి ఎంతో ఉంది

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కృషితోనే మండలంలోని రోడ్లన్నీ బీటీగా మారాయి. హన్వాడ నుంచి వేపూర్‌కు గతంలో ఉన్న రోడ్డు ఎంతో ఇబ్బందిగా ఉండేది. ఎమ్మెల్యే డబుల్‌రోడ్డు కోసం నిధులు మంజూరు చేసి వేయించాడు.

- కొండ లక్ష్మయ్య



నాణ్యత బాగుంది

రోడ్డు పనులు ఎంతో నాణ్యతతో జరిగాయి. కొన్ని రోడ్లన్ని ప్రారంభించిన సంవత్సరాల తరబడి పూర్తి కావు. కాని ఇక్కడ రోడ్డు కాంట్రాక్టర్, రెవెన్యూ అధికారులు త్వరిత గతిన పూర్తి చేయడం ఎంతో సంతోషాన్నిచ్చింది.

-రమణారెడ్డి

శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు



మహ్మదాబాద్ అయ్యప్పదేవాలయం నుంచి బయలుదేరిన స్వాములు

గండీడ్, జనవరి 4: స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప శరణుఘోషతో గురువారం మహ్మదాబాద్ అయ్యప్పదేవాలయం నుంచి ఇరుముళ్లతో అయ్యప్పస్వాములు శబరికి బయలుదేరి వెళ్లారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు మహ్మదాబాద్‌లో అయ్యప్పస్వాములు దేవాలయ ప్రాంగణంలో స్వామి శరణుఘోషతో మారుమ్రోగింది. మహబూబ్‌నగర్‌కు చెందిన గురుస్వామి చింటు ఆధ్వర్యంలో ఇరుముళ్ల కార్యక్రమం చేపట్టారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పిలుపుమేరకు ఇరుముళ్లలో ప్లాస్టిక్ నిషేదాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమం చేపట్టిన అనంతరం స్వాములు శబరియాత్రకు వెళ్లారు. గురుస్వాములు రాజుగౌడ్, ఆంజనేయులుగౌడ్, వేణుగౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్, జితేందర్‌రెడ్డి, గోవర్దన్, పాండునాయక్, పెంటయ్య, నరేష్‌చారి తదితరులు బయలుదేరి వెళ్లారు.

'ధర్మదీక్షను విజయవంతం చేయండి'

గండీడ్, జనవరి 4: టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో 7వ తేదీన నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని గండీడ్ మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. గజ్వేల్‌లోని ఓపెన్ గ్రౌండ్‌లో దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మండలం నుంచి ఉపాధ్యాయులంతా అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాగౌడ్, శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, అక్రమ్, శంకరయ్యగౌడ్, నర్సిహులుగౌడ్, మధులతశాలిని, కృష్ణవేణిపవర్ , లక్ష్మయ్య, చెన్నప్ప ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

'గ్రామాల్లో స్వచ్ఛభారత్ ను విజయవంతం చేద్దాం'

హన్వాడ, జనవరి 4: గ్రామంలో ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకొని స్వచ్ఛభారత్ ను విజయవంతం చేద్దామని సర్పంచు అరుణ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిలు పిలుపునిచ్చారు. గురువారం నాయినోనిపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 223 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని, వాటిలో కొందరు నిర్మాణం చేపట్టలేదని, వాటిని త్వరగా పూర్తి చేసేందుకు అందరం కలిసి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో తాగు నీటి, ఉపాధి, ఆరోగ్య, విషయాలపై చర్చించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, మురుగునీరు నిల్వ కుండ ఇంటి ముందు ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పెద్దచెన్నయ్య, గంగపురి, శ్రీనివాసులు, నర్సింహులు, కె.గంగపురిలున్నారు.

మునిమోక్షంలో గాలికుంటు టీకాలు

హన్వాడ, జనవరి 4: మండలంలోని మునిమోక్షం గ్రామంలో గురువారం పశువైద్యాధికారి మౌనికారెడ్డి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. 3450 పశువులకు ఇప్పటికి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. రైతులు సహకరిస్తున్నారని పొలాల వెంట తిరిగి పశువులకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జంగంరెడ్డిపల్లి దేవాలయ ఈఓగా కె.ప్రసాద్



ప్రసాద్

గండీడ్, జనవరి 4: మండలంలోని జంగంరెడ్డిపల్లి లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ ఈఓగా కె.ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఈఓ స్నేహలత బదిలీపై వికారాబాద్‌కు వెళ్లగా చిన్నరాజమూరు దేవాలయం నుంచి ఇన్ చార్జి ఈవోగా ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. 11వ తేదీన దేవాలయ ప్రాంగణంలో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు హాజరుకావాలన్నారు.

టీడీగుట్ట ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంపు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 4 : పట్టణంలోని టీడీగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాలస్వస్తియ ఆధ్వర్యంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు వైద్యులు శామరెడ్డి, వనజ, పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిహెచ్ఎం జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సంక్షిప్త వార్తలు

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

▸▸ కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి కలెక్టరేట్, జనవరి 4: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన చాంబర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, సీబీఎఫ్ నిధులు, పునరావాస కేంద్రాలలో చేపట్టిన పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర విషయాలపై సమీక్షించారు. పెద్దగూడెం, చెన్నారం, పెద్దమందడి, వనపర్తిలలో ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని, ఈ నెల 10వరకు టెండర్లు పిలవాల్సిన వాటికి టెండర్లు పిలవాలని, పెండింగ్‌లో ఉన్న లేఅవుట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై ప్రతి వారం సమీక్షిస్తానన్నారు. క్యూషియల్, బాలెన్సింగ్ నిధుల ద్వారా చేపట్టిన బాలభవన్ పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని, చిట్యాల బీసీ హాస్టల్‌లోని మరుగుదొడ్ల నిర్మాణం, రంగాపూర్‌లో అంగన్‌వాడీ, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నాగరాల, ఖానాయపల్లి పునరావాస కేంద్రాలలో పనులు పూర్తి చేసి ఖర్చు వివరాలు బుక్ చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ నాగార్జునరెడ్డి, డిప్యూటీ ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

'జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి'



కిట్స్‌ను అందిస్తున్న నిరంజన్ రెడ్డి

వనపర్తి వ్యవసాయం, జనవరి 4: చదువులో రాణించడంతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విద్యార్థినీలకు సూచించారు. గురువారం వనపర్తి మండలం మర్రికుంట సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కాస్మొటిక్స్ కిట్స్ విద్యార్థినీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాస్మొటిక్స్‌కు ప్రభుత్వం నగదు రూపంలో అందించేదని, సరిగా వినియోగించుకోవడం లేదని స్వయంగా ప్రభుత్వమే కాస్మొటిక్స్ కిట్స్ అందజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాషపై పట్టు సాధించాలని, అప్పుడే ఇతర భాషల్లో కూడా ప్రావీణ్యం సాధించడానికి సులువుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, గ్రంథాలయ ఛైర్మన్ బి. లక్ష్మయ్య, ఎంపీపీ శంకర్‌నాయక్, కౌన్సిలర్లు గట్టు యాదవ్, వాకిటిశ్రీధర్, పాకనాటి కృష్ణ, ఉపాధ్యాయులు, టీఆర్‌ఎస్ నాయకులు ఉదయ్‌కిరణ్, నారాయణదాస్‌కిట్టు , ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

కందుల బస్తాలతో నిండిపోయిన గోదాం

▸▸ మార్కెట్‌లోని ఓపెన్‌షెడ్‌లోనే హాకా కొనుగోళ్లు

▸▸ లారీ అసోసియేషన్ సభ్యులతో చర్చలు సఫలం

▸▸ అన్‌లోడింగ్‌తో జడ్చర్లకు ఐదులారీల తరలింపు



మార్కెట్ ఓపెన్‌షెడ్‌లో హాకా కొనుగోళ్ళ సందడి

నారాయణపేట, జనవరి4: మహబూబ్‌నగర్ జిల్లా, నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాంలో హాకా 5,600ల బస్తాల కందులను కొనుగోలు చేయడంతో నిండుకుపోయింది. గురువారం గోదాం నిండుకుపోవడంతో కొనుగోళ్ళు ఎక్కడ జరపాలనే అంశంపై అధికారులు సమాలోచనలో పడ్డారు. కొనుగోళ్లతో నిండుకుపోయిన ధాన్యం బస్తాలను జడ్చర్లకు తరలించేందుకు మహబూబ్‌నగర్ నుంచి లారీలను పేటకు వచ్చేలా స్థానిక లారీ అసోసియేషన్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మెన్ వెంకట్రామారెడ్డి, హాకా ఇన్ ఛార్జి మూర్తి, మార్కెట్ సూపర్‌వైజర్ భారతిలు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో లారీ అసోసియేషన్ సభ్యులతో జరిపిన చర్చలు ఫలించాయి. పేట నుంచే లారీలను లోడ్ చేసి జడ్చర్లకు తరలిస్తామని లారీ అసోసియేషన్ సభ్యులు ఒప్పుకోవడంతో ఆరు లారీల్లో దాదాపు 2వేల బస్తాల కంది ధాన్యం జడ్చర్లకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. కందుల ధాన్యంతో వచ్చిన రైతులు విక్రయం కోసం ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేలా మార్కెట్ వైస్‌ఛైర్మెన్ ప్రత్యేక చొరవ తీసుకుని మార్కెట్ ఓపెన్‌షెడ్‌లోనే హాకా కంది కొనుగోళ్లు జరిగిలే చర్యలు తీసుకోవడంతో రైతులకు ఊరట లభించింది. ఇప్పటి వరకు పేట హాకా కొనుగోలు కేంద్రంలో 6వేల బస్తాలు అంటే 3వేల క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామని ఇన్ చార్జి మూర్తి తెలిపారు. రైతు సంఘాల నాయకుల సూచనల మేరకు గత నాలుగురోజుల నుంచే టోకెన్లు జారీ చేయడం లేదని ధాన్యంతో వచ్చిన రైతుల నుంచి నేరుగానే కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

టీబీ కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలి

▸▸ డీఆర్ టీబీ వార్డును ఏర్పాటు చేయించాలి

▸▸ రాష్ట్ర టీబీ ట్రైనింగ్ అధికారి డాక్టర్ సుమలత

▸▸ ఎస్వీఎస్‌లో పీజీ విద్యార్థులకు, ప్రొఫెసర్లకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ సుమలత

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి 4: ఎస్‌వీఎస్ ఆసుపత్రికి వచ్చే ప్రతి టీబీ కేసును ప్రభుత్వ టీబీ ఆసుపత్రికే పంపించాలని రాష్ట్ర టీబీ ట్రైనింగ్ అధికారి డాక్టర్ సుమలత ఆదేశించారు. గురువారం ఎస్‌వీఎస్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్లు పీజీ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం టీబీపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే కొన్ని మార్గదర్శకాలు కూడా జారీ చేసిందన్నారు. చాలా వరకు టీబీ కేసులు ప్రైవేట్‌కు వస్తున్నాయని, అయితే వాటి లెక్క తేలకపోవడంతో వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తుందన్నారు. అందువలన ప్రతి టీబీ కేసుపై ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. మనిషికి శరీరంలో ఏ భాగానికి టీబీ వచ్చినా అలాంటి కేసులను ఎస్వీఎస్‌లో ఏర్పాటు చేసిన డయాగ్నోస్టిక్ సెంటర్‌కు పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. అంతేకాకుండా మరిన్ని పరీక్షల కోసం ప్రభుత్వ టీబీ సెంటర్‌కు కూడా పంపిస్తే తామే స్వయంగా పరీక్ష చేసి పంపించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆయా ఆసుపత్రుల్లో టీబీ రోగులకు వైద్య చికిత్స అందించే ముందు వారి వివరాలను ప్రభుత్వ అధికారికి నివేదించాలని, ఆ తర్వాతనే వారికి చికిత్స అందించాలన్నారు. ఎస్వీఎస్ ఆసుపత్రిలో డీఆర్ టీబీ వార్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ వార్డు ద్వారా నిరుపేదలు ఉచితంగా వైద్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం పీజీ విద్యార్థులకు టీబీ వ్యాధి వ్యాప్తి, చికిత్స విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి

▸▸ ప్రజాకవి, వాగ్గేయ కారుడు గోరటి వెంకన్న



మాట్లాడుతున్న గోరటి వెంకన్న

ధన్వాడ, జనవరి 4: కొండాపూర్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తిఅని ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి ప్రేమాను రాగాలను చూర గొన్నారని ఆయన్ను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని పని చేయాలని ప్రజాకవి, వాగ్గేయ కారుడు గోరటి వెంకన్న కోరారు. గురువారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్కూల్ అసిస్టెంట్ శ్రీమంతం భాస్కర్‌రెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సభలో వెంకన్న మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో కూడా భాస్కర్‌రెడ్డి కట్నం లేకుండా ఆదర్శ వివాహం చేసుకున్నారని ఆయన విధులు నిర్వహించినన్ని రోజులు నిరాండంబర జీవితం గడిపారని విద్యాపరంగా కూడా తనతో పాటు పేద విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రశంసించారు. కొండాపూర్ గ్రామంతో తనకు దగ్గర సంబంధం ఉందని గత ఏడాది ఈ పాఠశాలకు వచ్చి వెళ్లిన తర్వాత తనకు రెండు అవార్డులు వచ్చాయని వివరించారు. మరోసారి కొండాపూర్ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేక మౌతామన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన భాస్కర్‌రెడ్డి విజయలక్ష్మి దంపతులను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డీఈఓ విజయ్ కుమార్, సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ సంగీత, హెచ్ ఎం లక్ష్మీ, ప్రసన్న కుమార్, సత్యనారాయణ, కిష్టయ్య, తమ్మప్ప, భీంరెడ్డి, ఉపసర్పంచ్ భగవంత్ రెడ్డి, యూటీఎఫ్ నాయకులు కిష్టయ్య, మణ్యం, పీఈటీ ఊసు రవి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్ఐకి ప్రశంసా పత్రం



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ

మిడ్జిల్, జనవరి 4: మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలంలో పూర్తి స్థాయిలో నాటుసారాయి నిషేదం చేపట్టడంపై ఎక్సైజ్ ఎస్ఐ జనార్ధన్‌కు డైరెక్టర్ ఆఫ్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారి ఆకున్‌సబర్వాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని గురువారం అందుకున్నట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. ఉద్యోగపరంగా తనకు సహకరించిన అధికారులందరికి ఎస్ఐ జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

'తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

వనపర్తి విద్యావిభాగం, జనవరి 4: ప్రైవేట్ విద్యా సంస్థలో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ సిఫారస్‌ను విద్యార్థులకు అనుగుణంగా ఉండాల్సింది పోయి విద్యాసంస్థలకు అనుకూలంగా ఉన్నందున వాటిని వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రాములు డిమాండ్ చేశారు. గురువారం యాదవ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రతి ఏటా పది శాతం, క్లాప్స్ జోనల్ అధికారి అనుమతితో 30 శాతం వరకు ఫీజులు పెంచుకోవచ్చని నివేదికలో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు, నాగరాజు, అంజి, మహేష్, వజేంద్ర, భరత్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

శభాష్ లక్ష్మి...



ప్రశంసా పత్రం అందిస్తున్న కలెక్టర్

నవాబ్‌పేట, జనవరి 4: శభాష్‌లక్ష్మి అనుకున్నది సాధించావ్. ఆడబిడ్డగా మహిళల అవసరాలు గుర్తించి సర్పంచుగా గ్రామ స్వరూపాన్ని మార్చేశావు. అంటూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు ఆఫీస్‌లో నవాబ్‌పేట మండలం రుద్రారం గ్రామ సర్పంచు లక్ష్మికృష్ణగౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో గ్రామాభివృద్ధి చేశానని తెలిపింది.

ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వపరం

- 34 ఏళ్లుగా కొనసాగిన ఉద్యమం
- ఫిజికల్ టేకోవర్ జీఓ విడుదల
- పేట విద్యార్థుల హర్షం

నారాయణపేట, జనవరి 4: మహబూబ్‌నగర్ జిల్లా, నారాయణపేటలో 34 ఏళ్ల చరిత్ర గల సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల (ఎస్ఎల్‌డీసీ) ప్రభుత్వ పరంకు సంబంధించి ఫిజికల్ టేకోవర్ జీఓ నంబర్ 1 ద్వారా స్పెషల్ చీఫ్ సెక్రటరీ రంజీవ్ ఆచార్య ఈ నెల 3న జారీ చేసిన ఉత్తర్వులు గురువారం అందాయి. జీఓ 1 ద్వారా ఎయిడెడ్ టీచింగ్, నాన్ టీచింగ్ వారిని ప్రభుత్వంలోకి విలీనం చేసుకుంటూ జీత భత్యాలను 010 పద్దు కింద విడుదల చేయుటకు, కళాశాల పేరును చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలగా మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో డివిజన్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నారాయణపేటలోని ఎస్ఎల్‌డీసీ కళాశాల ప్రాంగణం

33మంది విద్యార్థులతో ప్రారంభం

1984 సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలను దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి నారాయణపేటలో ప్రారంభించారు. బీఏ, బీకాంలలో 33మంది విద్యార్థులతో కళాశాల ప్రారంభమై నేడు 1,059 మంది విద్యార్థులతో కొనసాగుతుంది. నాడు 12మంది సిబ్బంది ఉండగా నేడు 60 మంది ఉన్నారు. సూర్యలక్ష్మి ఎడ్యుకేషనల్ సొసైటీ పేరిట దాదాపు ఎనిమిది ఎకరాల స్థలంలో నర్సిరెడ్డి చొరవతో రైతుల విరాళం, కళాశాల కమిటీ విద్యావంతుల చేయూత, అందరి సహకారంతో కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 1991లో జీఓ నంబర్ 173 ద్వారా గ్రాంటినెంట్ అయ్యింది. 1987లో సైన్స్ కోర్సు ప్రారంభం కాగా 2004లో దివంగత చిట్టెం నర్సిరెడ్డి కళాశాలను ప్రభుత్వపరం చేశారు. జీఓ ఎంఎస్ 3 ద్వారా ప్రభుత్వ పరం ఎయిడెడ్ కోర్సులో మాత్రమే తీసుకున్నారు. 2008 లో జీఓ 143 ప్రకారం కళాశాల పేరును చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ కళాశాలగా మార్చారు. అప్పటి మంత్రి డీకే అరుణ, కరస్పాండెంట్ చిట్టెం రాంమోహన్‌రెడ్డి కృషితో 2009 లో జీఓ ఎంఎస్ 2 ద్వారా అన్ ఎయిడెడ్ కోర్సులైన బీఎస్సీ ఎంపీసీ, ఎంపీఎస్, బీజడ్‌సీ కోర్సులను ప్రభుత్వ పరం చేశారు. 17మంది అధ్యాపకులను కాంట్రాక్ట్ పద్ధతిన, 21 మందిని నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఔట్ సోర్సింగ్ పద్ధతిన కొనసాగించేందుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. అప్పట్లో ప్రభుత్వాలు మారడంతో కళాశాల ఫిజికల్ టేక వర్ చేయడంలో జాప్యం జరిగింది. ప్రస్తుత ఎమ్మెల్యేలు చిట్టెం రాంమోహన్‌రెడ్డి, ఎస్ఆర్‌రెడ్డి కృషితో సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ఫిజికల్ టేకవర్ జీఓ నంబర్ 1ను జారీ చేయించడంలో సఫలీకృతులు అయ్యారు. 25ఏళ్లుగా కొనసాగింది.


ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు



ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు ఎంతో మేలు చేకూరుతుంది. నర్సిరెడ్డికి విద్యార్థులు రుణపడి ఉంటారు. తాను ఇదే కళాశాలలో చదివి నేడు ప్రిన్సిపాల్‌గా కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నా.

- సత్యభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్

నాన్న ఆశయం నెరవేరింది



మా నాన్న చిట్టెం నర్సిరెడ్డి ఆశయం నెరవేరింది. కొంత కాలంగా ప్రభుత్వ పరంకు సంబంధించి ఇచ్చిన హామీపై టేకవర్ ఫైల్‌పై సీఎం కేసీఆర్ సంతకం చేశాడు.

- చిట్టెం రాంమోహన్‌రెడ్డి, ఎస్ఎల్‌డీసీ కరస్పాండెంట్, మక్తల్ ఎమ్మెల్యే

చిట్టెం ఆత్మ శాంతిస్తుంది



ఈ కళాశాల ప్రభుత్వ పరం కావడంతో దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆత్మ శాంతిస్తుంది. ఎమ్మెల్యేలు ఎస్ఆర్‌రెడ్డి, రాంమోహన్ రెడ్డిలకు ఈ ప్రాంత విద్యార్థులు ఎప్పటికీ రుణపడి ఉంటారు.

- డా.పి.నర్సింహారెడ్డి, కళాశాల కమిటీ అధ్యక్షుడు, నారాయణపేట

నర్సిరెడ్డి కల సాకారమైంది



దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి కల సాకారమైంది. ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులను ప్రభుత్వ పరం చేయాలి.

- సుదర్శన్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్

సంక్షిప్త వార్తలు

'త్రిపుల్ తలాక్ రద్దును కాంగ్రెస్ వ్యతిరేకించడం శోచనీయం'

అచ్చంపేట, జనవరి 4: ప్రధాన మంత్రి ముస్లింల త్రిపుల్ తలాక్ రద్దు చేయడాని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో అడ్డుకోవడం శోచనీయమని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హమీద్‌షా అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో మైనార్టీ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్రిపుల్ తలాక్ రద్దు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం చట్టాన్ని తీసుకువస్తే దానిని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో అడ్డుకోవడాన్ని చూస్తే ముస్లీం సోదరీమణులపైన ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. త్రిపుల్ తలాక్ ముస్లింలకు అనుకూలంగా ఉందని గ్రామాల్లోని ముస్లీంలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నజీర్, అన్వర్, ఫయ్యూం, ముస్తాఫా ఉన్నారు.

'మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి'

అచ్చంపేట, జనవరి 4: మహరాష్ట్రలోని కోరేగాంలో జరిగిన విధ్వంసకాండ దాడులలో ఒకరు మృతికి కారణమైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని మాలమహనాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాత్కుల శ్రీశైలం గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్‌లు చేస్తున్న చర్యలను ప్రభుత్వం చూస్తు నిద్రపోతుందా అని తక్షణం బాధ్యత వహించి రాజీనామా చేసి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటలీజెన్సీ వారిని సైతం తొలగించాలన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. అంబేద్కర్ రాజకీయాలే రాజ్యాధికారమే మాస్టర్ కీ అన్నారు. ఆ దిశగా దళితులు ఆలోచించాల్సిందిగా తెలిపారు. ఆయనతో పాటు దివాకర్ పాత్కుల శ్యాంసుందర్, బాలస్వామి, రాజు ఉన్నారు.

'ప్రైవేట్ రంగాలకు ప్రభుత్వం వత్తాసు'



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

తెలకపల్లి జనవరి4: రిజర్వేషన్ రంగాలను నీరుగారుస్తూ ప్రైవేట్ పెట్టుబడుదారులు పారిశ్రామిక రంగాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వత్తాసు పలుకుతున్నారని టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నంద్యాల నర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కార్వంగలో జరిగిన టీమాస్ గ్రామ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడితే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిపోతుంటే కోటీశ్వరులు శత కోటీశ్వరులుగా ఎదుగుతున్నారన్నారు. పట్టణ స్థాయిలో ఉన్న వసతులు గ్రామస్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం టీమాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ జిల్లా కో-కన్వీనర్ గోపాస్ లక్ష్మణ్, వి.పర్వతాలు, సర్పంచ్ కట్టా శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జంగయ్య, కాశన్న పాల్గొన్నారు.

9న ఉమ్మడి పాలమూరు జిల్లా వాలీబాల్ టోర్నమెంట్



పోస్టర్ విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

కొల్లాపూర్, జనవరి 4 : స్వామి వివేకానంద సేవ సమితి కొల్లాపూర్ ఆధ్వర్యంలో దివంగత బీజేపీ నాయకులు జె. మద్దిలేటి, బాదం శ్రీనివాసులు, కేతూరి ఆంజనేయులు, స్మారకర్థం ఈ నెల 9 నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లా వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు స్వామి వివేకానంద సేవా సమితి గౌరవ అధ్యక్షుడు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ నెల 9నుండి ప్రారంభమై 12వ తేదీ వరకు వాలీబాల్ క్రీడా పోటీలు కొనసాగుతాయని విజేతలకు మొదటి బహుమతి రూ. 40వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ. 10వేలు ఉందని ఆసక్తిగల క్రీడాకారులు తమ పేరు నమోదు చేసుకొని రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను స్థానిక మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు శ్రీనువాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, సందు రమేష్, సోమన్ , కె. వెంకటేశ్వర్లు, టోర్నమెంట్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఉన్నారు.

మహిళల విద్యపై వివక్ష

- తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం
- అక్షరాస్యతను పెంచాలి
- రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ, పురుష విద్యలో 20 శాతం వ్యత్యాసం ఉంది
- పోలీసుల తీరుపై ఆగ్రహం



సభలో మాట్లాడుతున్న టీజేఏసీ చైర్మన్ కోదండరాం

కొల్లాపూర్ రూరల్, జనవరి 4: మహిళల విద్యపై విక్షత ఉందని తెలంగాణ జేఏసీ చైర్మన్ కొదండరాం అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ నవ నిర్మాణ వేదిక, టీజేఏసీల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహనీయుల స్ఫూర్తి సభ నిర్వహించారు. సభ తెలంగాణ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్ గుప్త, వనపర్తి జిల్లా జేఏసీ చైర్మన్ వేణుగోపాల్‌ల అధ్యక్షతన జరిగింది. తెలంగాణ జేఏసీ చైర్మన్ కొదండరాం మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే బహుజనులకు విద్యా అందించడంతో పాటు వారిని సామాజికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారన్నారు. హంటర్ కమిషన్‌కు పూలే అనేక విలువైన సూచనలు చేశారన్నారు. బ్రిటీష్ కాలంలో ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పూలే దంపతులు బ్రిటీష్ ప్రభుత్వంను కూడా వ్యతిరేకించారని పేర్కొన్నారు. బహుజనుల , మహిళల విద్యకు పెద్ద పీట వేశారని అన్నారు. కానీ ఇప్పటికి విద్యలో పురుషుల, స్త్రీల వ్యత్యాసం చాలా ఉందన్నారు. భారత దేశంలోనే తక్కువ అక్షరాస్యత ఉన్న మండలం గట్టు అని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా లో పురుషుల అక్షరాస్యత 64 శాతం ఉంటే స్త్రీల అక్షరాస్యత 44 ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా పురుషుల, స్త్రీల మధ్య 20 శాతం అక్షరాస్యత వ్యత్యాసం ఉందన్నారు. మెదక్‌లో కూడా మహిళల అక్షరాస్యత చాల తక్కువగా ఉందన్నారు. మహిళల అక్షరాస్యత దినోత్సవంగా సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించాలని ఆయన కోరారు. రిటైర్డు న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భావితరాలకు ఆదర్శ మూర్తి అని వారు కొనియాడారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. మందకృష్ణ మాదిగను విడుదలకు టీజేఏసీ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్టపాగ రాము, శ్రీశైలం నీటి ముంపు నిర్వాసితులను ఆదుకోవాలని నిర్వాసిత నాయకులు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజ రాం ప్రకాష్ తన ఆటపాటలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ నవ నిర్మాణ వేదిక జిల్లా నాయకులు మునికు మార్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నాయకులకు భయపడి ఇష్టారాజ్యంగా వ్యవరించొద్దు

నాయకులకు భయపడి పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవరించొద్దు అని తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం పోలీస్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు విద్యార్థుల రావడం పట్ల నిర్వహకులకు, సీఐ శ్రీనివాస్ రావుకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మేం ఏదైనా చేయదల్చుకుంటే ఆగుతుందా అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఇక్కడ శ్రీశైలం నిర్వహసితుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. మంద కృష్ణను అరెస్టు చేసి జైలు తరలించడం అన్యాయమని అన్నారు.



సభకు హాజరైన విద్యార్థులు

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి

70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్

అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్

శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN Multiplex Kukatpally - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR Inorbit Mall 10.45,1.50,7.35,10.40
PVR RK Complex బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR Central Mall 10.35,4.25,7.45,10.50
PVR Forum Mall 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్ - 4.25,7.15,10.30

Cinemax అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemax శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis Kukatpally 10.15,1.15,7.10,10.10
Cinépolis CCPL Malkajgiri 10.15,1.15,7.15,10.15
Cinépolis Attapur అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30

దిల్‌సుఖ్‌నగర్ - 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX BVK ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN Shah చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్

రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం

వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహారంగా - పసర

మహబూబ్‌నగర్

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ

వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి

సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

ఎంజేఆర్ ట్రస్టు పేదలకు చేయూత

▸▸ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్ రెడ్డి

బిజినేపల్లి జనవరి4: ఎంజేఆర్ ట్రస్టు పేదలకు చేయూతను అందిస్తుందని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కారఘునందన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాలెం వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. జక్కారఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్థాపించిన ఎంజేఆర్ ట్రస్టు పేదలకు వరంలాంటిదన్నారు. గతంలో పోలీస్ శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించాలని శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు ఉద్యోగాలు పొందారని చెప్పారు. పేదలకు సామూహిక వి వాహాలు జరిపించి ఇంటికి పెద్ద కొడుకుగా ఎమ్మెల్యే నిలిచారని, వికలాంగులకు ట్రైసైకిళ్లు అందించారని వివరించారు. డీఎస్సీ అభ్యర్థులకు అన్ని రకాల సౌక ర్యాలు కల్పించి ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించిన ఘనత ఎమ్మెల్యేకే ద క్కిందని కొనియాడారు. మర్రి జమున, ప్రిన్సిపాల్ రాజేందర్‌సింగ్, ఎంపీపీ రా ములు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్‌చైర్మన్ కుర్మయ్య, సర్పంచ్ సుమలత, ఎంపీటీసీ సరస్వతి, తదితరులున్నారు.











ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే శక్తి కేసీఆర్‌కుంది

● మార్కెట్ కమిటీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్

అలంపూర్, జనవరి 4: తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే శక్తి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉందని అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ న్యూప్లాట్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను కేసీఆర్ పరిష్కరిస్తున్నారన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అన్నారు. 2004లో ఎంపికైన ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దుచేయించే ఆలోచన దిశగా.. సీఎం ముందుకెళ్తున్నారని, టీఆర్ఎస్ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి కాటెపల్లి జనార్ధన్ రెడ్డిని గెలిపించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. జడ్పీహెచ్ ఎస్ న్యూప్లాట్స్ పాఠశాలకు ఆలయ మాజి చైర్మన్ నారాయణ రెడ్డి ఐదు ఫ్యాన్లను విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి, పాఠశాలలో పీఆర్‌టీయూ పక్షాన చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి.. ఆలయ మాజి చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ పిండి జయరాములు, ఎంఈఓ అశోక్‌కుమార్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంట్రామయ్యశెట్టి, జీహెచ్ ఎంలు వెంకట రంగయ్య, హేమలత, అనిల్‌కుమార్, జిల్లా బాధ్యుడు జనార్ధన్ , మండల ఉపాధ్యక్షుడు శంకరాచారి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వెంకట నాయుడు, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అక్షర విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న సీఐ, ఎస్ఐ

మక్తల్ టౌన్, జనవరి 4: జిల్లా క్రీడా మైదానంలో గత నెల 21న నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో మక్తల్ అక్షర పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ప్రణవ్, సాయికృషి, ఆనంద్, నాగప్రసాద్, సురేష్‌లు ఉన్నారు. ఈనెల 8న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్, ఎస్ఐ వెంకటేశ్వర్లు కోచ్ జగదీశ్ ను, విద్యార్థులను అభినందించి బహుమతులు అందించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ ధర్మరాజు, పీఈటీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టును ఆశ్రయించినా ఫలితం లేదు

● కస్తూర్బా ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ఆవేదన

అమ్రాబాద్, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన కస్తూర్బా విద్యాలయాలు కొన్ని ప్రాంతాలలో సక్రమంగా నడిచినప్పటికి పదర మండలంలోని రాయలగండి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేటికీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కస్తూర్బా ఇంగ్లీష్ మీడియంలో ఆంగ్లంలో బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో అక్కడికి పంపితే సీఆర్‌టీలు చెప్పిన పాఠాలు పూర్తిగా అర్థంకాకపోవడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్నప్పటికీ ఉపాధ్యాయులు లేకపోవడం, పుస్తకాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం కారణంతో విద్యార్థు చదువు రెంటికీ చెడ్డరేవడిలా మారింది. అచ్చంపేట కోర్టును ఆశ్రయించినా ఫలితం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

80మందికి 25మందే ఉన్నారు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక కస్తూర్బా పాఠశాలను మంజూరు చేసింది. అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలానికి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను మంజూరు చేసి ఏజెన్సీ సాకుతో ఉపాధ్యాయులను నియమించలేదు. దీంతో చేరినప్పుడు 80మంది ఉన్న 6, 7 తరగతుల విద్యార్థుల్లో ప్రస్తుతం 25మందే మిగిలారు. ఇప్పటికైన విద్యాశాఖాధికారులు దృష్టి సారించి ఉపాధ్యాయులను నియమించాలని స్థానికులు, విద్యా వేత్తలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులను నియమించకపోతే ఇంటిబాట పడతాం

- సౌజన్య 6వ తరగతి విద్యార్థిని



రాయలగండిలో ఏర్పాటు చేసిన 6, 7 తరగతికి ఉపాధ్యాయులు నియమించకపోవడంతో మా చదవులు ముందుకు సాగడం లేదు. విద్యాశాఖ నిర్లక్ష్యం వీడాలి.

కోర్టును ఆశ్రయించినా టీచర్లు రాలేదు

- రమాదేవి 7వ తరగతి విద్యార్థిని



మండలంలో ఏర్పాటు చేసిన ఇంగ్లీషు మీడియం కస్తూర్బా విద్యాలయానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో గత 20రోజుల క్రితం అచ్చంపేట పట్టణంలోని కోర్టును ఆశ్రయించి మా సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నప్పటికీ ఉపాధ్యాయులు జాడ లేదు. దీంతో మా చదువులు ముందుకు సాగడం లేదు. సంక్రాంతి సెలవుల అనంతరం హైకోర్టును ఆశ్రయిస్తాం.



విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న నాయకులు

కబడ్డీ విజేత మారమునగాల

మానవపాడు, జనవరి4: జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని బోరవెల్లి గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 22 జట్లు పాల్గొన్నాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో అయా జట్లు హోరాహోరీగా తల పడ్డాయి. గురువారం సాయంత్రం మారమునగాల భీంపురం జట్లు నువ్వానేనా అన్నట్లు తలపడి చివరికి మారమునగాల జట్టు పోరాడి విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్లకు వరుసగా మారమునగాలకు రూ. 10 వేల నగదు దాత టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి మందా శ్రీనాథ్, భీంపూరం కు రూ. 5 వేలు నగదు దాత సుధాకరరెడ్డి, ఇటిక్యాలకు రూ. 2500 నగదు బోరవెల్లి సీతరాముడులు ఆందజేశారు. క్రీడాకారులకు అన్నదానం ఎల్లారెడ్డి, రవి, సురేష్ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా మందా జగన్నాథం, సత్యరెడ్డి, తెరాస నాయకులు రోశన్న, వల్లూరు గిడ్డారెడ్డి, రామిరెడ్డి, మహెశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి

» డీపీఓ వెంకటేశ్వర్లు



పీఆర్ కార్యదర్శుల సమీక్షలో మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వర్లు

ధన్వాడ, జనవరి 4: పంచాయతీ ఎన్నికల నోటిఫికేషX ప్రకటిస్తే పన్నుల వసూళ్లలో అవాంతరాలు ఏర్పడుతాయని ఫిబ్రవరి రెండో వారం వరకు పంచాయతీ పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని డీపీవో వెంకటేశ్వర్లు సిబ్బందికి సూచించారు. గురువారం సాయంత్రం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడ మండల పరిషత్‌X లో ధన్వాడ, సీసీకుంట, నర్వ, నారాయణపేట మండలాల ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పంచాయతీ పన్నుల వసూళ్ళ, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం ప్రగతిని సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.9.8 కోట్లు పన్నులు వసూలు కావాల్సి ఉందన్నారు. గత ఏడాది జనవరి నెల వరకు 50శాతం పన్నులు వసూలు అయ్యాయని, ఈ ఏడాది ఇంతవరకు 35 శాతం పన్నులు వసూలు అయినందున జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ శుక్రవారం నుంచే పన్నుల వసూళ్లకు శ్రీకారం చుట్టాల్సిందిగా ఆదేశించామన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలోని అన్నీ పంచాయతీల్లో వంద శాతం పన్నుల వసూళ్ల పూర్తి చేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు పన్నులు ఇవ్వడానికి నిరాకరిస్తే వారికి నచ్చజెప్పి, చైతన్య పరిచి వసూలు చేయాలని సూచించారు. పంచాయతీల్లో డంపింగ్ యార్డుల కోసం స్థలసేకరణ పూర్తి చేయాలని, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు తడి, పొడి చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ రొనాల్డ్ రోస్ జిల్లాను స్వచ్ఛభారత్‌X లో భాగంగా స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు కట్టుబడి ఉన్నారని అందులో భాగంగా ఓడీఎఫ్ కింద రెండో విడతలో 50 గ్రామాలను ఎంపిక చేశామన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు, గ్రామాల్లో అంటు రోగాలను రూపుమాపి పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఇంటికి కచ్చితంగా మరుగుదొడ్డి, ఇంకుడు గుంతను నిర్మించుకోవాలన్నారు. వచ్చే మూడేళ్లలో జిల్లాను వంద శాతం మరుగుదొడ్లు ఉన్నజిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయాల్లో ట్రై సైకిళ్లను ఉపయోగించుకోవాలని, 14వ ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీ నిధులతో గానీ ట్రై సైకిళ్లను మరమ్మతు చేయించి కూలీల ద్వారా చెత్తచెదారం తొలగించాలన్నారు. జిల్లాలో 278 క్లస్టర్లకు గాను 232 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారన్నారు. పనులు సవ్యంగా సాగాలంటే ప్రతి పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమిస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 53 కార్యదర్శుల పోస్టులను ప్రభుత్వం వచ్చే రెండు నెలల్లోపు భర్తీ చేసే అవకాశ ముందన్నారు. కార్యక్రమంలో డీఎల్పీవో రమేష్, ఈవోపీఆర్డీలు కాళప్ప, పాండు, శ్రీధర్, ఆయా మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్నింటికీ ఆధార్

» అనుసంధానం చేసుకోవటమే మేలు

» మార్చి 31వ తేదీ వరకు గడువు పెంపు

వనపర్తి అర్బన్: బ్యాంక్ ఖాతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్, పింఛన్, ఫోన్ నెంబర్, పాన్‌కార్డ్, బీమా పాలసీలు, పోస్టాఫీస్ పథకాలు అన్నింటికీ ఆధార్ కార్డును ప్రధానంగా చేసింది కేంద్ర ప్రభుత్వం. అందుకు ఈ ఏడాది మార్చి 31 వరకు తుది గడువు విధించింది. దీంతో ప్రజలు తమ ఆధార్ నెంబర్‌లను సరిచూసుకుంటూ వివిధ సేవలకు అనుసంధానం చేసుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నవారు విధిగా ఆధార్ నెంబర్ సమర్పించాలి. రేషన్, పింఛన్, ఉపకారవేతనాలు తదితర ప్రయోజనం పొందే వారు తప్పనిసరిగా ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలి.

బ్యాంక్ ఖాతా

వివిధ బ్యాంక్‌లలో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలి. లేకపోతే మార్చి 31 2018 తరువాత మీ ఖాతాకు సంబంధించిన అన్ని లావాదేవీలను నిలిపివేస్తారు. తిరిగి ఖాతాను ప్రారంభించాలంటే కష్టమవుతుంది. ఏది ఏమైనా ఈ సారి మాత్రం గడువు పొడిగించేది లేదని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ప్రజలు మార్చి 31వరకు అనుసంధానం చేసుకోవాలి.

ఆధార్‌తో అనుసంధానం

వివిధ సేవలన్నింటికీ ఆధార్ నెంబర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే పథకాలకు అనుసంధానించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం విధించిన గడువులోగా ఆధార్‌ను అనుసంధానం చేసుకోకుంటే సంక్షేమ ఫల లబ్ధి అర్హత కోల్పోతారని హెచ్చరించింది. నిర్లక్ష్యం చేయకుండా అనుసంధానం చేసుకుంటే బాగుంటుందని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియవల్ల పారదర్శకతతో పాటు అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం అన్ని రకాల సేవలకు ఈ ఏడాది మార్చి 31వరకు అనుసంధానం చేసుకోవాలని పేర్కొంది.

పాన్‌కార్డు

పాన్ కార్డుకు ఆధార్ అనుసంధానానికి మార్చి 31 2018 తేది నాటికి గడువు ముగుస్తుంది. అప్పటికి ఆధార్‌ను అనుసంధానం చేసుకోని పక్షంలో ఐటీ రిటర్న్ దాఖలు చేయడానికి అవకాశం ఉండదు. ఆగష్టుతో ముగిసిన గడువును డిసెంబర్ 31వరకు పొడిగించిన తాజాగా ఈ ఏడాది 2018 మార్చి 31వరకు కేంద్రం పొడిగించిన విషయం తెలిసిందే. ఇలా ఇవే కాకుండా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సెల్‌ఫోన్ నెంబర్‌తో పాటు ఓటర్ ఐడీ, గ్యాస్ తదితరాలకు కూడా ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచిస్తోంది. వీటన్నింటికి ఈ ఏడాది మార్చి 31 వరకు పొడిగించింది.

దత్తపీఠాన్ని దర్శించుకున్న హంపి పీఠాధిపతి



దత్తపీఠాన్ని దర్శించుకుంటున్న హంపి పీఠాధిపతి

మక్తల్ రూరల్, జనవరి 4: మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలంలోని పస్పుల గ్రామంలోని దత్తపీఠాన్ని గురువారం హంపి పీఠాధిపతి విరుపాక్షి విద్యానంద భారతి దర్శించుకున్నారు. కుర్వపురంలోని దత్తాత్రేయ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అంతకుముందు విద్యానందభారతికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ దత్తక్షేత్రం మహిమాన్వితమైందన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైన దత్తపీఠాన్ని దర్శించుకోవాలన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, టీఆర్ఎస్ నాయకులు రాజామహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పీఠాధిపతి వెంట ఉన్నారు.

'రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోలు చేయాలి'



నర్వలో సిబ్బందితో మాట్లాడుతున్న హాకా ఎండీ మాదిరెడ్డి సురేందర్‌రెడ్డి

నర్వ, జనవరి 4: సింగిల్‌విండోల ద్వారా కందులు కొనుగోలు చేసే కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని హాకా రాష్ట్ర ఎండీ మాదిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా నర్వ సింగిల్‌విండోలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడున్న సిబ్బందికి రికార్డుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సూచనలు చేశారు. ఇటీవల విండోకు సంబంధించి కలెక్టర్‌కు ఫిర్యాదు వచ్చిందని అందుకే తాను సందర్శించినట్లు తెలిపారు. ఇప్పటికే కేంద్రానికి 31వేల ఖాళీ గోనెసంచులను పంపించామని 25 వేల క్వింటాళ్ల ధాన్యం హాకా గోదాంకు చేరవేశామన్నారు. మిగతా బ్యాగులను గ్రామాల్లోని కేంద్రాలకు పంపించామని చైర్మX చుక్కలింగారెడ్డి తెలిపారు. ప్రధాన గ్రామాల్లోనే కాంటాలను ఏర్పాటుచేసి రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎండీ పేర్కొన్నారు. ఆX లైX లో నమోదు చేస్తేనే రైతులకు బిల్లులు అందుతాయన్నారు. ఎండీ వెంట విండో చైర్మX చుక్క లింగారెడ్డి, హాకా అధికారులు ఉన్నారు.

వెనుకబడిన తరగతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

» టీమాస్ జిల్లా నాయకులు పుట్ట ఆంజనేయులు

ఖిల్లాఘనపురం, జనవరి 4: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర వెనకబడిన తరగతుల వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాలు, అమలు సక్రమంగా లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ఒక వేళ హామీలు నెరవేర్చకపోతే జనవరి నెలంతా జనంలో అనే కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల వారికి శుక్రవారం వనపర్తిలో సమావేశం ఏర్పాటు చేశామని అందరూ తరలిరావాలని ఆయన కోరారు. అన్ని మండలాల్లో ఈ నెల 11, 12తేదీల్లో వినతులు, 17, 18, 19 తేదీల్లో రిలే దీక్షలు, 22వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, కులవృత్తుల వారికి ఉత్పత్తుల మార్కెట్‌సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ స్కీమ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీ మాస్ జిల్లా కమిటీ సభ్యుడు రమేష్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పాల్గొన్నారు.

[redacted] వార్తలు



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు

'పాత పెన్షనX విధానం అమలు చేయాలి'

మాగనూర్, జనవరి 4: కాంట్రిబ్యూటరీ పెన్షనX విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని అమలు చేయాలని కోరుతూ గురువారం మహబూబ్‌నగర్ జిల్లా మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ధర్మదీక్ష గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు రమేష్, నరేందర్, రామకృష్ణారెడ్డి, శివరాజ్, తిరుపతి, గణేష్‌సింగ్, వెంకటేష్, రామ్మోమX తదితరులు పాల్గొన్నారు.

'సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోండి'

మాగనూర్, జనవరి 4: మాగనూర్‌లో గ్రామస్థులు, వ్యాపారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ వెంకటేష్ కోరారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా మాగనూర్ పోలీస్ స్టేషX లో జరిగిన గ్రామస్థులు, వ్యాపారులు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే చోరీలు, గుర్తు తెలియని వ్యక్తులపై నిఘా, తదితర వాటిని కని పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ, ఏఎస్ఐ మహబూబ్, సుభాX రెడ్డి, సర్పంచX పూలావతి, జడ్పీటీసీ సభ్యురాలు సరిత మధుసూదX రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మధుసూదX రెడ్డి, బీజేపీ నాయకులు కృష్ణయ్య, ఎంపీటీసీ జనార్దనమ్మ, నరేష్, వాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో నిలిచిన ఆన్‌లైన్ సేవలు

● సర్వర్‌డౌనే కారణమంటున్న అధికారులు

జడ్చర్ల, జనవరి 4 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. తహసీల్దార్ కార్యాలయంతో పాటు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సర్వర్‌డౌన్ కారణమని కొందరు అధికారులు వెల్లడించినా, పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోని ఇంటర్నెట్ అందించే మదర్‌బోర్డు దగ్ధమయ్యిందని, దీంతోనే ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయని మరికొందరు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మీసేవా కేంద్రాల్లో బీఎస్ఎన్ఎల్‌కు చెందిన ఇంటర్నెట్ సౌకర్యం ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందని వాపోయారు.

త్రిబుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడం తగదు

- కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి మానుకోవాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి



ర్యాలీలో పాల్గొన్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు



కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

భగీరథకాలనీ, జనవరి4: దేశంలోని మహిళలంతా సమానమేనని, వారంతా ఆత్మగౌరవంగా జీవించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం ముస్లిం చట్టమైన త్రిబుల్ తలాక్‌ను రద్దు చేయడానికి ప్రవేశపెట్టిన బిల్లును రాజ్యసభలో కాంగ్రెస్ అడ్డుకోవడం తగదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి మైనారిటీ మహిళా మోర్చ, జిల్లా మహిళమోర్చ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు త్రిబుల్‌తలాక్ బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశ పెట్టినప్పుడు మద్దతు తెలిపిన కాంగ్రెస్ రాజ్య సభలో ఎందుకు అడ్డుకుందని ఆమె ప్రశ్నించారు. ముస్లిం మహిళలు త్రిబుల్‌తలాక్ వల్ల ఒంటరి జీవితాలు గడపడం భారంగా మారి పిల్లలను పోషించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీర్‌నుంచి కన్యకుమారి వరకు మహిళలంతా ఒక్కటేనని, అందరు ఆనందంగా ఉండాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. మైనార్టీ మహిళలు మాట్లాడుతూ కాంగ్రెస్ కపటబుద్దిని బయట పెట్టిందని విమర్శించారు.

రాబోయే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో పడాకుల బాలరాజు, రామేశ్వరమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, అంజయ్య, పి.సత్యం, శివనాయక్, పోతుల రాజేందర్‌రెడ్డి, నయీం, మడుగు నాగరాజు, మహేష్, అంజనమ్మ, సుబ్రమన్య స్వామి, పాల్గొన్నారు.

సారా రహితంపై పురస్కారాలు

మహబూబ్‌నగర్ క్రైం,జనవరి4: పాలమూరు జిల్లాను సారా రహిత జిల్లాగా మార్చడంలో కృషిచేసిన అధికారులకు గురువారం ఆశాఖ డైరెక్టర్ అకుX సబర్వాల్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. హైదరాబాద్‌లో అబ్కారీ అధికారులకు అందజేశారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న వారిలో మహబూబ్‌నగర్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ ఎX దామోదర్‌రెడ్డి, జడ్చర్ల సర్కిల్ సీఐ బి. జనార్దX , జిల్లా టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ కె రాంచంద్ర ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కె అనిత తెలిపారు. అధికారులు మరింత భాధ్యతతో పనిచేయాలని, గుడుంబా పూర్తిగా నిర్మూలించినా అక్కడక్కడ కేసులు నమోదవుతున్నాయని ఆమె అన్నారు. పరస్కారాలు అందుకున్న వారు ఆనందం వ్యక్తం చేస్తూ అందరి సహకారంతో సమర్దవంతంగా పనిచేస్తామన్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న అధికారులు